RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 60 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | బుధవారం , ఆగస్టు, 20 , 2025 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 60 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Wednesday, August, 20, 2025 | PAGES : 8 RS : 4 /-



## 'మిస్ యూనివర్స్ ఇండియా 2025'గా మణిక విశ్వకర్మ

- మిస్ యూనివర్స్ ఇండియా 2025 విజేతగా రాజస్థాన్ యువతి
- జైపూర్‌లో ఘనంగా జరిగిన తుది పోటీలు
- థాయ్‌లాండ్‌లో జరగనున్న అంతర్జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం
- ఫస్ట్ రన్నరప్‌గా తాన్యా శర్మ, సెకండ్ రన్నరప్‌గా మెహక్ ధింగ్రా

జైపూర్: ప్రతిష్ఠాత్మక మిస్ యూనివర్స్ ఇండియా 2025 కిరీటం రాజస్థాన్‌కు చెందిన మణిక విశ్వక ర్మను వరించింది. సోమవారం రాత్రి జైపూర్‌లో అట్టహాసంగా జరిగిన ఫైనల్స్‌లో ఆమె విజేతగా నిలిచారు.గత ఏడాది విజేత రియాసింఘా, మణి కకుకిరీటాన్ని అలంక రించారు. ఈ విజయంతో మణిక ఈ ఏడాది నవంబర్‌లో థాయ్‌లాం డ్‌లో జరగనున్న 74వ మిస్ యూనివర్స్ పోటీల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇదే పోటీలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన తాన్యా శర్మ ఫస్ట్ రన్నరప్‌గా, హర్యానాకు చెందిన మెహక్ ధింగ్రా సెకండ్ రన్నరప్‌గా, అమిషి కౌశిక్ థర్డ్ రన్నరప్‌గా నిలిచారు.



## భారీ వర్షాలతో ముంబై అతలాకుతలం..

### మునిగిన రోడ్లు.. 250కిపైగా విమానాల ఆలస్యం

- ముంబై నగరాన్ని ముంచెత్తిన భారీ వర్షాలు
- నగరానికి రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ
- స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటన
- వందలాది విమానాల రాకపోకలు ఆలస్యం
- రైళ్ల సర్వీసులపై తీవ్ర ప్రభావం.. పలు రైళ్లు ఆలస్యం
- పలు ప్రాంతాలు నీట మునక

ముంబై: దేశ ఆర్థిక రాజధాని ముంబైని భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానలతో నగరం అతలాకుతలమైంది. జనజీవనం పూర్తిగా స్తంభించిపోగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబై నగరానికి, శివారు ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కీలక నిర్ణయం తీసుకుంది.



## మరాఠా యోధుడి ఖడ్గం సేకరణ

ముంబయి, : 17-18 శతాబ్దాల మధ్యకాలంలో మరాఠా సామ్రాజ్యాన్ని దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించిన యోధుడు ఒకటో రఘుజి భోంస్లేకి చెందిన ఖడ్గాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. లండన్‌లో జరిగిన ఒక వేలంపాటలో చేజిక్కించుకున్న ఈ ఖడ్గాన్ని ముంబయికి తీసుకొచ్చారు. ఇది దేశ వారసత్వ సంపదను పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన చర్య అని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. ఖడ్గాన్ని పి.ఎల్.దేశ్‌పాండే అకాడమీలో భద్రపరిచామని, సాంస్కృతిక శాఖ మంత్రి అశీశ్ షెలార్ అన్నారు. ఈ ఖడ్గాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లేందుకు ఒక బైక్ ర్యాలీ నిర్వహించాలని ముందు నిర్ణయించారు కానీ భారీ వర్షాల కారణంగా దాన్ని రద్దు చేశారు. ఛత్రపతి షాహు మహారాజ్‌కు సేనాపతిగా పనిచేసిన రఘుజీ భోంస్లే నాగ్‌పుర్ సామ్రాజ్య స్థాపకునిగా ప్రసిద్ధుడు. ఆయన మరాఠా సామ్రాజ్యాన్ని బెంగాల్, ఒడిశా తదితర ప్రాంతాలకు విస్తరించారు.



## సింధు జలాల ఒప్పందం నెహ్రూపై మరోసారి విరుచుకుపడ్డ ప్రధాని మోదీ

- సింధు జలాల ఒప్పందం నెహ్రూ చేసిన చారిత్రక తప్పిదం అన్న ప్రధాని మోదీ
- దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారని తీవ్ర విమర్శలు
- మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ
- గతాన్ని వదిలి ప్రస్తుత సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ డిమాండ్


ఢిల్లీ,: భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ చారిత్రక తప్పి దానికి పాల్పడ్డారని, తద్వారా దేశ రైతాంగానికి తీరని అన్యా యం చేశారని ఆరోపించారు. మంగళ వారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావే శంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజించారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యాని ంచారు. ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారా దత్తం చేశారని ఆయన మండిపడ్డారు.



## కలచివేస్తున్న వరుస ఘటనలు

### నగరంలో శాంతిభద్రతలపై కెటిఆర్ ఆందోళన

హైదరాబాద్,తెలంగాణ దిశ : హైదరాబాద్‌లో శాంతిభద్రతలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం వారం రోజుల్లోనే రెండు పెద్ద సంఘటనలు చోటు- చేసుకోవడం పట్ల ధ్వజమెత్తారు.



## హైదరాబాద్‌లో మరో దుర్ఘటన వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుత్ షాక్

### హైటెన్షన్ వైర్ తగలడంతో ఇద్దరు యువకుల దుర్మరణం


చాంద్రాయణగుట్ట,తెలంగాణ దిశ : వినాయమక విగ్రహాలను మండపాలకు తరలించే సమయంలో విద్యుదాఘాతాలతో పలువురి ప్రాణాలు పోతున్న ఘటనలు జరుగుతున్నాయి. తాజాగా మంగళవారం హైదరాబాద్, కామారెడ్డి జిల్లాల్లో జరిగి న వేర్వేరు సంఘటనలో నలుగురు చనిపోయారు. హైదరాబాద్ బం డ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనలో ఇద్దరు చనిపోగా, మరొకరు గాయపడ్డారు.మంగళవారం అర్ధ రాత్రి చోటు చేసుకున్న ఈ సంఘటన వివరాలు ఇన్‌స్పెక్టర్ ఆర్.దేవేందర్ తెలిపిన ప్రకారం పు రానాపూల్ చంద్రాపురానికి చెందిన దాదాపు 20 మంది యువకులు జల్‌పల్లి లక్ష్మీగూడ వద్ద 19 అడుగుల వినాయక విగ్రహాన్ని కొనుగోలు చేశారు.



## రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

- ప్రధాన జలాశయాల్లో గేట్లు ఎత్తివేత
- ప్రాజెక్టులడ సందర్శనకు పర్యాటకులు రాక

హైదరాబాద్,తెలంగాణ దిశ : తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువులు పొంగిపోర్లుతున్నా యి. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యం లో ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం,జూరాల, తుంగభద్రససింగూరు వంటి ప్రాజెక్టులకు ప్రజలు తరలివస్తున్నారు.




## విపక్షాల ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు తేజం!

- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ రెడ్డి
- ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా
- ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీ
- ఏకగ్రీవం చేయాలన్న అధికార పక్షం ఆశలకు గండి

ఢిల్లీ,: ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో విపక్షాల ఇండియా కూటమి తమ అభ్యర్థిని ఖరారు చేసింది. ఎవరూ ఊహించని విధంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణకు చెందిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పేరును ఈరోజు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం కావాలన్న అధికార పక్షం ప్రయత్నాలకు ప్రతిపక్షాలు గండికొట్టినట్టయింది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయవ్యవస్థలో విశేషమైన అనుభవం ఉంది. ఆయన 2007 నుంచి 2011 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు.

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి



## నిద్రపోతున్న.. ఆరోగ్యశాఖ?

హైదరాబాద్,,తెలంగాణ దిశ : కొంతమంది సంతానం కోసం ఆరాటపడుతూ ఉండగా.. మరికొంతమంది సంతానం కావద్దని అబార్షన్లు చేసుకుంటూ ఉన్నారు. ఇలా చేసుకుంటూ ఉండే వారి సంఖ్య గతంలో కంటే ఇప్పుడు బాగా పెరిగిపోయిందని కొన్ని లెక్కలను బట్టి చూస్తే తెలుస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం 11 నుంచి 12 లక్షల వరకు అబార్షన్లు జరుగుతున్నట్లు కొన్ని లెక్కలను బట్టి చూస్తే అర్థమవుతుంది. అయితే ఇటీవల బయటపెట్టిన ఓ నివేదిక ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో ఎక్కువగా అబార్షన్లు పెరిగాయని తేలింది.

తెలంగాణలో భారీగా పెరిగిన అబార్షన్లు

# ప్యాడి కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 19, (తెలంగాణ దిశ) :**జిల్లాలో రాబోయే ఖరీఫ్ సీజన్ 25-26 సందర్భంగా రైతుల నుండి ప్యాడి కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ప్యాడి యాక్షన్ ప్లాన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్ 25-26 సందర్భంగా రైతుల నుండి ప్యాడి కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలో 14 ప్యాడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వాటికి అవసరమైన ఖాళీ సంచుల సమీకరణ, పీపీసీల వద్ద తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, షెడ్ల ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం, మిల్లుల వద్ద గన్నీలు, రవాణా వాహనాలు సిద్ధంగా ఉంచడం, రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్యాడిని విక్రయించే విధంగా పారదర్శక చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మార్కెటింగ్ శాఖ అధికారులు ప్యాడి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సరైన అవగాహన కల్పించి, క్రమపద్ధతిలో టోకెన్లు జారీ చేయాలని, సివిల్ సప్లై శాఖ అధికారులు మిల్లర్లతో సమన్వయం చేస్తూ ప్యాడి రవాణ, నిల్వలో ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.

వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ముందస్తు సూచనలు ఇస్తూ తేమ 17 శాతంలోపే ప్యాడిని తీసుకురావాలని, అధిక తేమ ఉన్న పంటను తీసుకురావడం వలన రైతులకు నష్టాలు కలగవచ్చునని అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో పౌరసఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి, సివిల్ సప్లైస్ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, జిల్లా సహకార శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా రిజిస్టార్ కార్యాలయానికి నేడు శంకుస్థాపన



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ లోగల సర్వే అఫ్ ఇండియా వద్ద బాలాజీ గ్రౌండ్స్ లో బుధవారం ఉదయం 10 గంటలకు శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తూ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ నిర్మాణాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అరికపూడి గాంధీతో పాటు డివిజన్ లోని సీనియర్ నాయకులు, బస్తీ కమిటీ అధ్యక్షులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు, బూత్ కమిటీ ఇంచార్జీలు, మెంబర్లు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాగేందర్ యాదవ్ కోరారు. -(శేరిలింగంపల్లి, తెలంగాణ దిశ)

# జిల్లాలో 108 అంబులెన్స్ ల ఆకస్మిక తనిఖీ

## - తనిఖీలు నిర్వహించిన మేడ్చల్ జిల్లా వైద్యాధికారి, వైద్య బృందం
## - సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా వైద్య బృందం






**కీసర, ఆగస్టు 19, (తెలంగాణ దిశ) :**మేడ్చల్ జిల్లా పరిధిలోని కీసర, బండ్లగూడ ఈసీఐఎల్ లలోని ప్రభుత్వ వైద్యశాలలోని 108 వాహనాలను మంగళవారం వైద్యాధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ సత్యవతి, తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశానుసారంగా మేడ్చల్ జిల్లాలోనీ 108 వాహనాల తనిఖీ చేసి పరిశీలించినట్లు తెలిపారు.పరిశీలనలో భాగంగా వాహన పనితీరు సక్రమంగా ఉందా లేదా అని ఆరా తీశారు. వాహనంలోని వైద్య పరికరాలు అన్ని ఉన్నాయా లేవా అని పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే వైద్య పరికరాలు, ఏఈడి కార్డియాక్ అరెస్ట్ అయి, ఆగిన గుండెకు షాక్ ఇచ్చి మరల కొట్టుకునేటట్లు చేసే పరికరం తోపాటు సెక్షన్ ఆపరేటర్ శ్వాస నాళంలో శ్వాసకు అడ్డుగా ఉన్న ద్రవాలను తొలగించే పరికరం, మల్టిపుల్ పార మానిటర్ రోగి యొక్క నాడి వేగం, శ్వాసవేగం తోపాటు బీపి నీ పరిశీలించే పరికరాలు, అంబు బ్యాగ్స్ శ్వాస తీసుకోవటంలో బాగా ఇబ్బంది ఉన్నప్పుడు శ్వాస ఆగి పోయినప్పడు కృత్రిమంగా శ్వాస అందించే పరికరాలు మొదలైన వైద్య పరికరాలు సక్రమంగా పని చేస్తున్నాయా లేదా అని పరిశీలించారు. కీసర 108 అంబులెన్స్ వాహనంలో అన్ని వైద్య పరికరాలు అందుబాటులో ఉండడంతో పాటు వాటి పనితీరు కూడా సమర్ధవంతంగా పని చేస్తున్నాయని తెలిపారు. 108 వాహనలను తనిఖీలు చేసి, సంతృప్తి పొందడంతోపాటు అన్ని 108 అంబులెన్స్ వాహనాల్లో వైద్య పరికరాలు అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కీసర ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ మనుజ రెడ్డి, మేడ్చల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, మేడ్చల్ జిల్లా 108 కో-ఆర్డినేటర్, తిరుపతి, కీసర 108 సిబ్బంది ఈఏంటి చిత్రం రవి, పైలట్ రాంబాబు, ఈసీఐఎల్ 108 అంబులెన్స్ సిబ్బంది నాగరాజు,పైలట్ కామరాజు, బడ్లగుడా 108 సిబ్బంది, రాకేష్ పైలట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల ఆకస్మిక తనిఖీ







**కీసర, ఆగస్టు 19, (తెలంగాణ దిశ) :**కీసర మండలం అంకిరెడ్డిపల్లిలోని మహాత్మా జ్యోతిరావు పూలే (ఉప్పల్, కుత్బుల్లాపూర్) బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాధిక గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఈ సందర్భంగా వంట గది, స్టోర్ ను పరిశీలించి, వంట పదార్థాలపై ఎలాంటి పురుగులు, దోమలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మూతలు ఉంచాలని వంట సిబ్బందికి ఆమె సూచించారు, భోజనం పూర్తి నాణ్యతగా వండి వడ్డించాలని, ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య లోపం, ఆహారం కలుషితం వంటి కారణాలవల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకూడదని తెలిపారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను, ఉపాధ్యాయులను ఆదేశించారు. స్కూల్, కాలేజీ లలో ఎంత మంది విద్యార్థులున్నారని, బిల్డింగ్ అద్దె ఎంత చెల్లిస్తున్నారని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులలో తిరిగి విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు తెలిపారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న%శీ%, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం స్టోర్ లోని వంట సామాగ్రిని పరిశీలించి ఎక్స్పైరీ డేట్ ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో ప్రిన్సిపల్ రాజమణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీని సృజనాత్మక కళగా తీసుకొని అభివృద్ధి సాధించాలి

## - ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు




**కాప్రా, ఆగస్టు 19, (తెలంగాణ దిశ) :**ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం కాప్రా సర్కిల్ పరిధిలోని ఈసీఐఎల్ చౌరస్తా టిఎస్ఐఐసి కాలనీలోని లయన్స్ భవన్ లో ఫోకస్ ఫోటో గ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు తమ అనుభవాలను పంచుకుని, ఫోటోగ్రఫీ వృత్తి మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడే కళగా కూడా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ కేవలం జీవనాధారం మాత్రమే కాకుండా భావోద్వేగాలను, సమాజంలో జరుగుతున్న మార్పులను సజీవంగా నిలిపే ఒక శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడు రాజు మాట్లాడుతూ యువత ఫోటోగ్రఫీని కేవలం వృత్తిగా కాకుండా సృజనాత్మక కళగా తీసుకొని అభివృద్ధి సాధించాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి నరేష్, కోశాధికారి శివ నారాయణ, సంయుక్త కార్యదర్శి కన్నా ఫోటోగ్రఫీ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు ప్రకాశ్, దాస్, హరి, రాము గౌడ్, మోహన్, శంకర్, శ్రవణ్, లోవేష్, శ్రీనివాస్, మధు, శేఖర్, గౌస్ భాయి తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం ముత్యాలమ్మ తల్లి గుడికి పోటెత్తిన భక్తులు








**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 19, (తెలంగాణ దిశ) :**శ్రావణమాసం చివరి మంగళవారాన్ని పురస్కరించుకొని శ్రీ ముత్యాల అమ్మవారి సన్నిధిలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ వారి గుడికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చారు. శ్రావణ మాసం మొదటివారం మొదటి మంగళవారం నుంచి చివరి మంగళవారం వరకు భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారని ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్ రెడ్డి తెలిపారు. సుమారు 3000 కు పైగా భక్తులు వచ్చారని తెలిపారు. మహిళలందరికీ పసుపు కుంకుమ గాజులు తాంబూలాలను అందజేశారు. అమ్మవారి ప్రసాదంతో పాటు అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుచేసి అమ్మవారి దర్శన భాగ్యాన్ని కలిగించారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 19, (తెలంగాణ దిశ):**
అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన పలువురికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక హన్మంత్ రెడ్డిని సంప్రదించారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎన్టీఆర్ నగర్ వాసులు కుర్వ రంగన్నకు రూ. 36,500, 130 డివిజన్ సూరారం కాలనీ వాసులు ఆకుల డానియల్ కు రూ.25 వేలు, 125 డివిజన్ గాజుల రామారం వాసులు పి. నగేష్ కు రూ. 37,500 విలువ గల చెక్కులు అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓయూ డాక్టరేట్ పొందిన స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి





**ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 19, (తెలంగాణ దిశ) :**తెలంగాణ ప్రాధికార సంస్థ వైస్ ఛైర్మెన్ మేనేజింగ్, డైరెక్టర్ ఎ. సోనీ బాలాదేవి ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందింది. ఓయు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ బాటనీ విభాగంలో తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి సేకరించిన జిమ్నీమా సిల్వెస్ట్రే లోని ఫైటోకెమికల్ సమ్మేళనాల పెరుగుదలలో ట్రైకోడెర్మా ప్రభావిత్వంపై అధ్యయనాలు అన్న అంశంపై ఆమె పరిశోధన పత్రానికి యూనివర్సిటీ డాక్టర్ రేట్ తో సత్కరించింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ శర్మ, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం కుమార్ ల చేతుల మీదుగా ఈ డాక్టరేట్ పట్టా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా క్రీడలు,యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేన రెడ్డి డాక్టర్ సోనిబాలా దేవికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# సంపాదకీయం

## ఈసీ వర్సెస్ రాహుల్ గాంధీ

దాల్ మే కాలా అని భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) వ్యవహా ర శైలిని, పనితీరును కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తప్పుబడుతున్నారు. భారతీయ జనతా పార్టీకి లబ్ధి చేకూరే విధంగా గత కొద్ది సంవత్సరాలుగా ఈసీఐ ఎన్నికల నిర్వహణలో అవకతవకలకు పాల్పడుతున్నదని రాహుల్ ఆరోపణ. గత లోక్‌సభ, మహారాష్ట్ర, హర్యా నా అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాహుల్ తరచుగా ఈసీఐని వేలెత్తి చూపుతున్నారు. కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘాన్ని టార్గెట్ చేస్తూ కర్నాటకలో ఓట్ల చోరీపై చేసిన ఆరోపణలు దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. ఇప్పటికే రాహుల్ గాంధీ ఆరోపణలపై మండిపడుతున్న ఎన్నికల సంఘం.. ఆయన్ను తన ఆరోపణలపై ప్రమాణం చేసి వివరాలు ఇవ్వాలని, లేదంటే దేశానికి క్షమాపణలు చెప్పాలంటూ ఉరుముతోంది. అయితే రాహుల్ స్పందించకపోవడంతో తానే స్వయంగా ఫ్యాక్ట్ చేసి వివరాలను విడుదల చేస్తోంది. ఇదే క్రమంలో రాహుల్ గాంధీ తాజాగా చేసిన ఓట్ల చోరీ ఆరోపణల్లో ఒకటైన బెంగళూరు వృద్ధురాలి ఓట్ల నమోదుపై ఇవాళ ఈసీ ఫ్యాక్ట్ చెక్ విడుదల చేసింది. శకునా రాణి అనే 70 ఏళ్ల మహిళ తొలిసారి ఓటు నమోదు చేసుకుందని, ఫామ్ 6ను దుర్వినియోగం చేసి ఒకే నెలలో రెండు ఓట్లు నమోదు చేయించుకుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిపై స్పందించిన ఎన్నికల సంఘం.. రాహుల్ ఆరోపణల్ని తోసిపుచ్చింది. తమ విచారణలో శకున్ రాణి రాహుల్ గాంధీ చెప్పినట్లు రెండుసార్లు కాదు, ఒక్కసారి మాత్రమే ఓటు వేసిందని తేలినట్లు ఈసీ పేర్కొంది. బెంగళూరులో ప్రజెంటేషన్ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. శకున్ రాణి ఓటరు గుర్తింపు కార్డును వాడి రెండు ఓట్లు వేశారని, పోలింగ్ బూత్ అధికారి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న టిక్ మార్కులు ఉన్న పత్రాన్ని చూపించారని ఆరోపించారు. అయితే, ఎన్నికల కమిషన్ తన 5 పాయింట్ల సమాధానంలో రాహుల్ చూపించిన పత్రం పోలింగ్ అధికారి జారీ చేసింది కాదని తేల్చేసిందిఆయన ఆరోపణలతో ఎన్నికల నిర్వహణ తీరుపై దేశ ప్రజల కున్న విశ్వాసం ప్రశ్నార్థకంగా మారింది. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గం మహదేవపుర సెగ్మెంట్ ఎన్నికల జాబితాలో వున్న అవకతవకలను రాహుల్ రెండ్రోజుల క్రితం విలేకరులకు వివరించారు. 2024 ఎన్నికల్లో మిగతా సెగ్మెంట్ల కంటే మహదేవపురలో బీజేపీకి అనూహ్యం గా ఎక్కువ ఓట్లు పోలయ్యాయి. ఒక గది ఉన్న ఇంటిలో పదుల సంఖ్యలో ఓటర్ల నమోదు, ఒకే ఓటరు పేరు పలుమార్లు నమోదు కావడం, ఓటర్ల ఫొటో లేకుండా, చిరునామా లేకుండా ఓటరు జాబితా తయారు చేయ డం డీకే ఓటరు పేరు పలు బూత్‌లలో దర్శనమీయడం వంటి అవకతవకల్ని రాహుల్ ఓటరు జాబితాను ముందుంచి ఎత్తిచూపారు. పోలింగ్ అధికారి ఇచ్చిన రికార్డుల ప్రకారం శకున్ రాణి రెండుసార్లు ఓటు వేసినట్లు మీరు చెప్పారని ఈసీ గుర్తుచేసింది. అయితే తమ అధికారులు నిర్వహించిన ప్రాథమిక విచారణలో మీరు ప్రజెంటేషన్‌లో చూపించిన టిక్ మార్క్ చేసిన పత్రం పోలింగ్ అధికారి జారీ చేసిన పత్రం కాదని తేలినట్లు ఈసీ ఫ్యాక్ట్ చెక్ లో పేర్కొంది. దీనిపై రాహుల్ గాంధీకి సంబంధిత పత్రాలు ఇవ్వాలని నోటీసు పంపినట్లు ఈసీ తెలిపింది. వీటి ఆధారంగా శకున్ రాణి లేదా మరెవరైనా రెండుసార్లు ఓటు వేశారో లేదో సమగ్ర విచారణ చేపట్టవచ్చని స్పష్టం చేసింది. రాహుల్ గాంధీ తన పార్టీ డిజిటల్ ఓటరు జాబితా, ఓటింగ్ బూత్ సీసీటీవీ ఫుటేజ్ ను ఈసీ నుంచి కోరామని, కానీ వారు ఆ సమాచారం ఇవ్వలేదని ఆరోపించారు. దీంతో తాము స్వంత దర్యాప్తు చేసామని, సమాచార హక్కు పిటిషన్లు దాఖలు చేసిన వివరాలు తీసుకున్నట్లు తెలిపారు. అందులో లభించిన ఆధారాలతో ఈసీ, బీజేపీ ఓట్లు దొంగిలించా యని ఆరోపించారు. మిగతా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే పద్ధతిలో ఎన్నికల కమిషన్ బీజేపీకి ప్రయోజ నం చేకూర్చిందని, 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే విధంగా ఈసీఐ వ్యవహరించి తక్కువ మెజారిటీతోనైనా, బీజేపీ గట్టెక్కేలా చేసిందని రాహుల్ ఆరోపణ. ఓటర్ల జాబితాలో అక్రమాలు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లలో తప్పులు వెరసి, భారత ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చతెచ్చేలా ఈసీఐ వ్యవహరించిందనే తీవ్ర ఆరోపణను ఆయన ముందుకు తెచ్చారు. బీహార్‌లో ఈసీఐ చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ఇప్పటికే వివాదాస్పదమైన నేపథ్యంలో రాహుల్ చేసిన విమర్శలు చర్చనీ యాంశంగా మారాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటింగ్ సమయం గడువుకు కొద్దిముందుగా ఓటర్లు బారులుతీరడం, అసలు మూడు దఫాలుగా ఎన్నికలు నిర్వహించడం బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకేనని రాహుల్ వాదన. దీనిపై తీవ్రంగా స్పందించిన ఈసీఐ, ఆధారాలలో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. రాహుల్ చేసిన ఆరోపణల్లో పసలేదని ఈసీఐ బలంగా చెప్పే ప్రయత్నం చేస్తున్నది. ఈసీఐ అడిగినట్టు గా అఫిడవిట్ దాఖలు చేసినా, దానిపై సంతకం చేసేందుకు రాహుల్ భయపడుతు న్నారని ఇప్పుడు ఈసీఐ పరోక్షంగా ఆ ఆరోపణలు తప్పుల తడక అని చెప్పే ప్రయత్నమూ చేస్తున్నది. రాజ్యాంగ సంస్థలపై దాడి చేయడం రాహుల్‌కు మామూలేనని, ఇదీ దానిలో భాగమేనని బీజేపీ మంత్రులు, నాయకులు వెనువెంటనే స్పందించారు. కాంగ్రెస్ గెలిస్తే ప్రజాస్వామ్యం పరిఢవిల్లినట్టుగా, బీజేపీ గెలిస్తే ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగినట్లుగా రాహుల్ మాట్లాడుతుంటారని బీజేపీ నాయకులు కొట్టిపారేస్తున్నారు.

# సొంత పార్టీతోనే కవిత ఢీ అంటే ఢీ..!



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** సొంత పార్టీతోనే ఢీ అంటే ఢీ అనేలా సవాల్ విసురు తున్నారు. వ్యూహాత్మక కార్యాచరణతో గులాబీ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. మద్యం కుంభకోణం ఆరోపణలతో జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత కవిత తన సొంత ఎజెండాతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖ బయటకు రావడం, ఆ తర్వాత మీడియా సమావేశంలో తన లేఖను బయటపెట్టిన వారి పేర్లు వెల్లడి చేయాలని పార్టీని డిమాండ్ చేయడం తెలిసిందే. సమయం, సందర్భం చిక్కినప్పుడల్లా గులాబీ ముఖ్య నేతలపై కవిత రాజకీయ విమర్శలు చేస్తూనే ఉన్నారు. కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీలో సీని యర్ మహిళా నాయ కురాలు, తెలం గాణ ఉద్యమ నాయకురాలు. గులా బీ పార్టీ నుండి ఎంపీగా గెలిచిన మహిళా నేత. ప్రస్తుతం ఆ పార్టీ నుండే ఎమ్మెల్సీగా పని చేస్తున్నారు. అంతేకాకుండా, స్వయానా బీఆర్ఎస్ చీఫ్ కూతురుగా పార్టీలో గుర్తింపు పొందిన నేత. అయితే గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత రాజకీయ పరిణామాలకు తగ్గట్టుగా తనదైన రాజకీయ భాష్యాన్ని తన చర్యల ద్వారా కవిత చెప్పకనే చెబుతున్నారు. పార్టీలో తనకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని బహిరంగంగానే మీడియా ముందు కవిత తన ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. అంతటితో మౌనంగా ఉండని కవిత, తన ఆధ్వర్యంలో నడిచే తెలంగాణ జాగృతి సంస్థను బలోపేతం చేసే దిశగా పలు చర్యలు చేపట్టారు. మరోవైపు, కాళేశ్వరం కమిషన్ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇందిరా పార్కు వద్ద ధర్నాకు దిగారు. బీఆర్ఎస్ పార్టీ చేయనిది తాను కేసీఆర్ కోసం ఈ ధర్నా చేపడుతున్నట్లు ప్రకటించి, పార్టీకి, పార్టీ కార్యకర్తలకు తనదైన శైలిలో రాజకీయ సందేశం పంపారు. ఆ తర్వాత బీసీ ఉద్యమ కార్యాచరణను ఎత్తుకొని మరోసారి ఇందిరా పార్కు వద్ద ధర్నా చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అనుమతి లేకుండానే తాను ఆయా రాజకీయ పార్టీల నేతలను కలుసుకుని మద్దతు కోరడం విశేషం. ఈ చర్యలతోనే కవిత తన సొంత దారి తాను చూసుకుంటున్నానన్న సందేశం చెప్పకనే చెప్పారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు రాసిన లేఖ బయటపడిన నాటి నుండి కవిత తెలంగాణ భవన్ గడప తొక్కలేదు. అంతేకాదు, కేసీఆర్ నుండి కూడా ఎలాంటి ఆహ్వానం రాలేదు. చివరకు ఫాంహౌస్ నుండి కాళేశ్వరం కమిషన్ ఎదుటకు కేసీఆర్ బయలుదేరే సమయంలో కూడా కవిత దూరం దూరంగానే తండ్రిని ఫాలో అవ్వడం, మీడియాకు రిలీజ్ చేసిన దృశ్యాల్లో కనిపించడం విశేషం. అయితే అక్కడ ఏం జరిగిందన్నది మనం చెప్పలేం కానీ, రాజకీయ చతురుడైన కేసీఆర్ మీడియా ముందు ఏం చేసినా దానికి ఒక లెక్క ఉంటుందని, మీడియా ముందు ఎవరితో మాట్లాడినా, భుజం మీద చేయి వేసినా కూడా ఒక లెక్క ఉంటుందన్న విషయం గులాబీ పార్టీలో అందరికీ తెలిసిన విషయమే. అలాంటిది సొంత కూతురు, పార్టీలో సీనియర్ మహిళా నేత అయిన కవిత దూరంగా ఉండటం, కేసీఆర్ కూడా దూరంగా ఉన్నట్లు కనిపించడం కొట్టిపారేసే విషయం ఏమీ కాదు. ఇదిలా ఉంటే, కవిత ఇప్పటి వరకు చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో గులాబీ కండువా ఎక్కడా వేసుకోకపోవడం, బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ ఈ కార్యక్రమాలకు హాజరుకాకపోవడం గమనించాల్సిన మరో విషయం. కేసీఆర్ కోసం ఇందిరా పార్కు వద్ద చేసిన ధర్నాలోనూ తన సొంత సంస్థ అయిన తెలంగాణ జాగృతి కండువా కప్పుకొని పాల్గొన్నారు. ఆ తర్వాత బీసీ ఉద్యమంలోనూ తన కండువాతో పాటు, బీసీ ఉద్యమానికి సూచిక అయిన నీలి రంగు కండువా కప్పుకున్నారు. ఇక తాజాగా హెచ్ఎంఎస్ కార్మిక సంఘం నేతలతో జరిగిన సమావేశంలోనూ హెచ్ఎంఎస్ కండువా కప్పుకొని మీడియా ముందు కనిపించడం కూడా రాజకీయ సందేశంగానే చెప్పుకోవాలి. ఈ పరిణామాలన్నీ గమనిస్తే కవిత గులాబీ కండువాను దూరం పెట్టిందని తెలుస్తోంది. ఇక తాజా విషయానికి వస్తే, బీఆర్ఎస్ పార్టీ తనను ఒంటరి చేస్తోందని చెబుతున్న కవిత అందుకు తగ్గట్టుగా తన రాజకీయం ఏంటో చూపిస్తున్నట్లుంది. తెలంగాణలో సింగరేణి కార్మికుల ప్రభావం ఎక్కువే. చాలా నియోజకవర్గాల్లో వీరి ప్రభావం కనిపిస్తుంది. బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘమైన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. ఇటీవలి ఎన్నికల్లో ఓటమి తర్వాత టీజీబీకేఎస్ పదవి నుండి కవితను తప్పించారు.

ఆ స్థానంలో కొద్ది రోజుల క్రితమే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను పార్టీ నియమించింది. ఈ పరిణామానికి కవిత కూడా దూకుడుగా స్పందిస్తుండటం చూస్తే ఢీ అంటే ఢీ అని బీఆర్ఎస్ కు సవాల్ విసురుతున్నట్లు కనిపిస్తుంది. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకునే కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి సంస్థకు అనుబంధంగా కార్మిక విభాగాన్ని పటిష్టం చేశారు. కొత్త శాఖలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఏ పార్టీతో సంబంధం లేని హెచ్ఎంఎస్ కార్మిక సంఘంతో భేటీ అయి వారితో కలిసి పని చేయనున్నట్లు ప్రకటించారు. ఇది చూస్తుంటే రానున్న రోజుల్లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగితే సింగరేణితో సహా ఆయా పారిశ్రామిక సంస్థల్లో బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘాల ఓటమికి కవిత పని చేయాల్సి ఉంటుందనడంలో సందేహం లేదు. ఇదే జరిగితే బీఆర్ఎస్ తో కవిత అమీ తుమీ తేల్చుకునేందుకు సిద్ధపడినట్లే. ఈ పరిణామాలు రానున్న రోజుల్లో బీఆర్ఎస్ లో ఎలాంటి రాజకీయ మార్పులు తెస్తాయో వేచి చూడాల్సిందే. బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీగా ఉంటూ, పార్టీ అనుబంధ కార్మిక సంఘాలు ఉన్నా, మరో పోటీ కార్మిక సంఘంతో కవిత చేతులు కలపడం అనేది పార్టీ లక్ష్మణ రేఖ దాటినట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇది రాజకీయంగా బీఆర్ఎస్ ను బలహీనపరిచే చర్యగా అభివర్ణిస్తున్నారు. పార్టీని కాదని కవిత చేసిన ధర్నాలు ఒక ఎత్తయితే, మరో కార్మిక సంఘంతో కలిసి పని చేస్తానని చెప్పడం మరో ఎత్తు. ఇది నేరుగా పార్టీకి సవాల్ విసిరినట్లే అని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ చర్యల ద్వారా తాను బలమైన నాయకురాలిని అన్న సంకేతాన్ని పార్టీ అధినేత కేసీఆర్‌కు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పంపుతున్నట్లు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పటి దాకా అటు కేసీఆర్ కానీ, కేటీఆర్ కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవడం, కవితపై క్రమశిక్షణ చర్యలు చేపట్టకపోవడం లేదా ఈ అసమ్మతిని తగ్గించేలా పిలిచి మాట్లాడకపోవడం అనేది వ్యూహమా లేక ఇది దీర్ఘకాలికంగా పార్టీకి నష్టం చేస్తుందా అన్నది మాత్రం వేచి చూడాలి.

# "బస్తీబాట"లో గుర్తించిన సమస్యలకు పరిష్కారం

## నెమలి అనిల్ కుమార్ మల్లాపూర్ ఓల్డ్ విలేజ్ లో అధికారుల పర్యటన



**మల్లాపూర్, ఆగస్టు 19, (తెలంగాణ దిశ) :** మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ లో ఇటీవలే కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నిర్వహించిన "బస్తీబాట" కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దీంతో మంగళవారం కాప్రా ఈఈ నాగేందర్, డిఈ రూపా, ఎ ఈ స్రవంతి, జలమండలి డీజీఎం సతీష్, ఎఈ సిరాజుద్దీన్ తదితరులు ఓల్డ్ మల్లాపూర్ విలేజ్ లో పర్యటించారు. సమస్యలను పరిష్కరించే విధంగా పనులను ప్రారంభించాలని కోరడంతో బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్ స్పెక్టర్ బిక్షపతి, సూపర్ వైజర్ నరేష్, శివ, కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్, సురేష్ గౌడ్, రఘు, హరి తదితరులు పాల్గొన్నారు.



# క్యూ ఆర్ కోడ్ తో సేవలు..!

ఖమ్మం, : ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్నంగా క్యూఆర్ కోడ్ ఆధారిత ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఇకపై ప్రజలు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చు. ఈ పోర్టల్ ద్వారా పేరు, గ్రామం, సమస్య వివరాలతో పాటు అవసరమైన పత్రాలను కూడా అప్‌లోడ్ చేయవచ్చు. దరఖాస్తులను పర్యవేక్షించేందుకు 24 మందితో కూడిన కాల్ సెంటర్ కూడా ఏర్పాటు చేశారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు ఎమ్మెల్యేల ఇళ్లు లేదా కార్యాలయాల వద్ద గంటల తరబడి క్యూ కట్టడం సర్వసాధారణం. ఎమ్మెల్యే ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియక, ఉదయాన్నే వచ్చి వేచి చూసినా ఒక్కోసారి కలిసే అవకాశం లభించదు. ఈ నిరీక్షణకు, ప్రజల ఇబ్బందులకు ముగింపు పలకాలని సంకల్పించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు ఒక వినూత్న పరిష్కారాన్ని ముందుకు తెచ్చారు. కేవలం ఒక క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు తమ సమస్యలను ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేసేలా ఒక ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ నూతన విధానం ద్వారా ప్రజలు తమ మొబైల్ ఫోన్‌లోని క్యూఆర్ కోడ్ స్కానర్‌తో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంవద్ద అతికించిన కోడ్‌ను లేదా వాట్సాప్ గ్రూపుల ద్వారా పంపే పీడీఎఫ్‌లోని కోడ్‌ను స్కాన్ చేయగానే పోర్టల్ తెరుచుకుంటుం ది. అందులో దరఖాస్తుదారులు తమ పేరు, ఊరు వంటి ప్రాథమిక వివరాలతో పాటు ఎదుర్కొంటున్న సమస్యను స్పష్టంగా వివరించవచ్చు. అంతేకాదు, సమస్యకు సంబంధించిన పత్రాలను కూడా సులభంగా అప్‌లోడ్ చేసి దరఖాస్తును సమర్పించవచ్చు. వాటి పరిష్కారానికి కృషి చేస్తారు. ఈ ఫిర్యాదుల పరిష్కారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు, ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు ఎమ్మెల్యే ఒక ప్రత్యేక కాల్ సెంటర్‌ను కూడా నిర్వహిస్తున్నారు.

# రామంతపూర్ ఘటనపై హెచ్ఆర్ సీ సీరియస్ - సుమోటోగా కేసు




హైదరాబాద్ రామంతపూర్‌లో శ్రీకృష్ణజన్మాష్టమి శోభ యాత్రలో ఆరుగురి ప్రాణాలు కోల్పోగా తీవ్రంగా గాయపడిన విషాదకరమని హెచ్ఆర్ సీ వ్యాఖ్యానించింది. ఈ ఘటనపై హెచ్ఆర్ సీ సుమోటాల స్వీకరించి కేసు నమోదు చేసింది. ఘటనకు గల కారణం, అధికారుల నిర్లక్ష్యం,తక్షణ పరిష్కార చర్యలు, బాధితుల కుటుంబాలకు పరిహారం.. భద్రతా చర్యలపై సెప్టెంబర్ 22 వ తేదీ లోపు సమగ్ర నివేదిక సమర్పించాలని టిఎస్ఎస్ పిడిసిఎల్ సీఎండీకి ఆదేశాలు జారీ చేసింది.

(రామంతపూర్, తెలంగాణ దిశ)

# కాప్రా చెరువులో నిమర్జన ఏర్పాట్ల పరిశీలన



కాప్రా చెరువులో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను మంగళవారం అధికారులు పరిశీలించారు. కుషాయిగూడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎల్, భాస్కరరావు, కాప్రా సర్కిల్ డిఈ బాలకృష్ణ తదితరులు చెరువు ప్రాంగణాన్ని పరిశీలించారు భారీ కేడ్లు, లైటింగ్, వేదిక ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రం, వీధి దీపాల ఏర్పాటు తదితర అంశాలను చర్చించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తగలకుండా చర్యలు తీసుకుంటున్నామని డిఈ బాలకృష్ణ తెలిపారు.

(కాప్రా, తెలంగాణ దిశ)

## నారింజ వాగులో పడి వ్యక్తి గల్లంతు



జహీరాబాద్,తెలంగాణ దిశ : జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి కాలుజారి నారింజ వాగులోకి జారిపడి గల్లంతైనట్లు సమాచారం. గ్రామానికి చెందిన బోనాల భాస్కర్ (45) అనే వ్యక్తి ఈ ప్రమాదానికి గురయ్యాడని సీఐ.శివలింగం చెప్పారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే పట్టణ సీఐ.శివలింగం ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు హుటాహుటిన పోట్ పల్లి గ్రామశివా రులోని నారింజ వాగు వద్దకు చేరుకొని వ్యక్తి ఆచూకీ కోసం రాత్రి వరకు గాలించారు. అగ్నిమాపక సిబ్బంది, సంగారెడ్డి నుంచి ప్రత్యేక కెమెరాల సహాయంతో గాలింపు చేపట్టిన ఆచూకీ లభించలేదని తెలిసింది. వరద ఉధృతి అంతకంతకు పెరుగుతుండడం తో గాలింపు చర్యలకు అంతరాయం కలిగింది. తిరిగి గాలింపు చేపట్టనున్నట్లు సీఐ తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామస్థుల ఆచారం ప్రకారం స్థానికులు నారింజ వాగులో తొట్టెల ద్వారా గంగమ్మ తల్లికి నైవేద్యం సమర్పిస్తారు. గ్రమస్తుల సమాచారం ప్రకారం సదరు వ్యక్తి కూడా గంగమ్మ తొట్టెలలో దీపం పెట్టేందుకు వెళ్తున్న క్రమంలో కాలు జారీ వరద ఉధృతికి గురైనట్లు సమాచారం. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. జహీరాబాద్ ఆర్డీఓ రాంరెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించి పోలీసులు, ఫైర్ ఇతర అధికారులు, సిబ్బందితో పరిస్థితి పై సమీక్షించారు.

## మంత్రి పదవి పై ఉన్న ధ్యాస అభివృద్ధి పైన పెట్టాలి




మర్రిగూడ,తెలంగాణ దిశ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పై ఉన్న ధ్యాస మునుగోడు అభివృద్ధి పై లేదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చెల్లమల్ల కృష్ణారెడ్డి విమర్శించారు. మండలంలోని చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు ఎమ్మెల్యే అయిన నాటి నుంచి రాజగోపాల్ రెడ్డి నేటి వరకు అభివృద్ధికి నిధులు తేవడం మరచి క్యాంపు కార్యాలయంలో అధికారులతో మీటింగులు పెట్టడానికి మండలాల్లో రోడ్డు షో చేయడానికి పరిమితమయ్యా రని ఆరోపించారు. రాష్ట్ర క్యాబినెట్లో జిల్లాకు చెందిన వారు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు కీలక పదవుల్లో మంత్రులుగా ఉన్నారని వారి నుండి మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు తేవటం మరిచి అందరి పై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి పై ధ్యాసమునుగోడు అభివృద్ధి పై పెట్టాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉన్న కార్యకర్తలను మరచి తన వెంట ఉండే వారిని పార్టీలు మారిన వారిని మండల కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు ఇవ్వడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షలు మండలాల్లో రోడ్షోలు మరువాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. ఇకనైనా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి పై ధ్యాసమరిచి అభివృద్ధి పై దృష్టి సారించాలని ఆయన సూచించారు. వెన్నమనేని సుధాకర్ రావు, ఇబ్రహీం, సిరుపంగి శ్రీనివాస్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుకు ప్రభుత్వ న్యాయవాదులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి

## సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్



కాప్రా, ఆగస్టు 19, (తెలంగాణ దిశ): ప్రభుత్వ భూమి కాపాడే విషయంలో జిల్లా కోర్టుకు ప్రభుత్వ న్యాయవాదులు తప్పనిసరిగా సకాలంలో కోర్టుకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ప్రజావాణి ఇంచార్జ్, తెలంగాణ ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి సూచించారు. ఈ సందర్భంగా జగన్ కుమార్ మాట్లాడుతూ కాప్రా మండల పరిధిలోని సర్వే నెంబర్ 199లో స్టేడియం నిర్మాణానికి సంబంధించిన 12 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించారని తెలిపారు. ఇందులో అంతర్భాగమైన స్మశాన వాటిక స్థలం విషయంలో భాగంగా ప్రస్తుతం ఖాళీగా మిగిలి ఉన్న 9 ఎకరాల 22 గుంటల భూమిపై జిల్లా కోర్టులో కేసు కొనసాగుతుందన్నారు. ఈ కేసులోని పిటిషన్ దారు 2023 అక్టోబర్ 17న జిల్లా కోర్టులో కేసు వేశారని తెలిపారు. ఇందులో భాగంగా 2023 నవంబర్ 11న, 2024 ఫిబ్రవరి 6న ఇచ్చిన రెండు నోటీసులకు ప్రభుత్వ తరపు న్యాయవాదులు రెవిన్యూ జిపి మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కోర్టుకు రాకపోవడంతో


Dist. collector
Medchal - Malkajgiri
please examine and take necessary action ask the Advocate to attend the court proceedings
తేదీ: 19-08-2025
ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణికి సమర్పించిన పత్రం
విషయం: ప్రభుత్వ భూమి కాపాడే విషయంలో జిల్లా కోర్టుకు ప్రభుత్వ న్యాయవాదులు తప్పనిసరిగా సకాలంలో కోర్టుకు హాజరయ్యే విధంగా లిఖిత పూర్వక ఆదేశాలు ఇవ్వాలని మనవి.
M. PRAJAVANI
Dr. G. CHINNA REDDY
19/08/2025
GMDCL19082500003

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని సర్వే నెంబర్ 199లో స్టేడియం నిర్మాణానికి సంబంధించిన 12 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించారు. ఇందులో అంతర్భాగమైన స్మశాన వాటిక స్థలం విషయంలో భాగంగా ప్రస్తుతం ఖాళీగా మిగిలి ఉన్న 9 ఎకరాల 22 గుంటల భూమిపై జిల్లా కోర్టులో కేసు కొనసాగుతోంది. ఈ కేసులోని పిటిషన్ దారు తేదీ : 17-10-2023 నాడు జిల్లా కోర్టులో కేసు అపీల్ సూట్ వేయగా రెండు నోటీసులకు (తేదీ 16-11-2023 మరియు 06-02-2024) గాను ప్రభుత్వ తరపు న్యాయవాదులు (రెవిన్యూ జి.పి మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గారు) కోర్టుకు రాకపోవడంతో ఈ కేసులో గౌరవ జిల్లా కోర్టులో స్టేటస్కో విధించింది. (కేసు నెంబర్ AS 45/2023).

తేదీ : 23-08-2024 నాడు ఇట్టి కేసుకు సంబంధించిన ప్రభుత్వ భూమిని కాపాడేందుకు రెవెన్యూ మరియు జిహెచ్ఎంసి అడ్వకేట్లు సకాలంలో జిల్లా కోర్టుకు హాజరయ్యే విధంగా చూడాలని జిల్లా గౌరవ కలెక్టర్ గారిని కోరాను. ఆ తదుపరి తేదీ 02-09-2024 నాడు ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హైడ్రా గౌరవ కమిషనర్ గారికి కూడా ఫిర్యాదు చేయటం జరిగింది. హైడ్రా కమిషనర్ గారి ఆదేశానుసారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గౌరవ కలెక్టర్ గారు స్పందించడంతో ఇప్పటి వరకు కేసు కొనసాగుతూ వస్తుంది. ప్రస్తుతం ఇట్టి కేసు ఆర్గు మెంట్స్ జరుగుతున్న క్రమంలో పిటిషన్ దారు తరపు న్యాయవాదులు తరచూ తమ వ్యక్తిగత మెడికల్ సంబంధించిన కారణాలు చెబుతూ కోర్టు సమయాన్ని వృథా చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఈ క్రమంలో గౌరవ జడ్జి గారు కేసులోని విషయాలు పరిశీలిస్తూ తేదీలలో 05-08-2025 కంపల్సరీ ఆర్గ్యుమెంట్స్ జరిపేందుకు ఆదేశించగా పిటిషన్ దారు అడ్వకేట్ గారు రాకపోవడంతో తదుపరి తేదీలో 13-08-2025 నాడు కండిషనల్ ఆర్గ్యుమెంట్స్ జరపాలని మరో సారి ఆదేశించారు. తేదీ 13-08-2025 న కేసులో రెవెన్యూ జిపి గారు కోర్టుకు సకాలంలో స్పందించకపోవడం మరియు జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ గారు రాకపోవడంతో పిటిషన్ దారులకు దాదాపు నెల రోజుల లాంగ్ డేట్ వాయిదా పడింది.ముఖ్యంగా తేదీ 05-08-2025 నాడు కూడా పిటిషనర్ కు సంబంధించిన న్యాయవాది గారు అనారోగ్యంతో

ఈ కేసులో గౌరవ జిల్లా కోర్టులో (కేసు నెంబర్ %ూూ% 45/2023) స్టేటస్కో విధించిందన్నారు. 2024 ఆగస్టు 23న కేసుకు సంబంధించిన ప్రభుత్వ భూమిని కాపాడేందుకు రెవెన్యూ, జిహెచ్ఎంసి అడ్వకేట్లు సకాలంలో జిల్లా కోర్టుకు హాజరయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు ఆయన తెలిపారు అదేవిధంగా 2024 సెప్టెంబర్ 2న ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. హైడ్రా కమిషనర్ ఆదేశానుసారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ స్పందించడంతో ఇప్పటి వరకు కేసు కొనసాగుతూ వస్తుందన్నారు. ప్రస్తుతం కేసు ఆర్గు మెంట్స్ జరుగుతున్న క్రమంలో పిటిషన్ దారు తరపు న్యాయవాదులు తరచూ తమ వ్యక్తిగత మెడికల్ సంబంధించిన కారణాలు చెబుతూ కోర్టు సమయాన్ని వృథా చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ క్రమంలో జడ్జి కేసులోని విషయాలు పరిశీలిస్తూ 2025 ఆగస్టు 5వ తేదీన కంపల్సరీ ఆర్గ్యుమెంట్స్ జరిపేందుకు త్వరగా పిటిషన్ దారు అడ్వకేట్ రాకపోవడంతో ఆగస్టు 13న కండిషనర్ ఆర్గ్యుమెంట్స్ జరపాలని ఆదేశించినట్లు వివరించారు. ఆగస్టు 13న కేసులో రెవెన్యూ జిపి కోర్టుకు సకాలంలో స్పందించకపోవడం, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ రాకపోవడంతో పిటిషన్ దారులకు దాదాపు నెల రోజుల లాంగ్ డేట్ వాయిదా పడిందన్నారు. ముఖ్యంగా 2025 ఆగస్టు 5న కూడా పిటిషనర్ కు సంబంధించిన న్యాయవాది అనారోగ్యంతో బాధపడుతున్నారని కోర్టు దృష్టికి రావడం, ఆ రోజు జిహెచ్ఎంసి ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు



హాజరు కావడంతో కేవలం 8 రోజుల వాయిదాతో గడువు ఇచ్చారని తెలిపారు. తిరిగి ఆగస్టు 13న మళ్లీ డేట్ ఇచ్చినప్పటికీ ప్రభుత్వ తరపు న్యాయవాది, రెవెన్యూ జిపి సకాలంలో కోర్టులో స్పందించకపోవడం, స్టాండింగ్ కౌన్సిల్ జిహెచ్ఎంసి అడ్వకేట్ రాకపోవడంతో పిటిషనర్ వారికి దాదాపు నెల రోజుల సమయంతో కోర్టు వాయిదా డేట్ ఇచ్చిందన్నారు. ఇక్కడ నిర్లక్ష్యం ఎవరిదో చెప్పకనే చెప్పవచ్చునని అన్నారు. ప్రభుత్వ న్యాయవాదులు సకాలంలో కోర్టుకు హాజరై ఉంటే కేసులో కండిషనల్ ఆర్గ్యుమెంట్స్ జరిగి ఉంటే ప్రభుత్వ భూమి కాపాడుకునేందుకు న్యాయమూర్తి ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉండేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ రెవెన్యూ జిపి, జిహెచ్ఎంసి కాప్రా స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ సెప్టెంబర్ 9న జరగనున్న విచారణలో కండిషనల్ ఆర్గ్యుమెంట్స్ లో భాగమై ప్రభుత్వ తరుపు వాదనలకు వృత్తి పరమైన బాధ్యతగా హాజరైతే తప్పకుండా న్యాయం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఇద్దరు న్యాయవాదులు తప్ప కుండా జిల్లా కోర్టుకు హాజరు కావాలని లిఖిత పూర్వక ఆదేశాలు ఇవ్వాలని గగన్ కుమార్ కోరారు. ప్రజావాణి ద్వారా ప్రభుత్వ భూమి కాపాడే విషయంలో న్యాయవాదులకు ఇచ్చే ఉత్తర్వుల కాపీని తనకు కూడా ఇవ్వాలని కోరారు. ప్రజావాణిలో తన ఫిర్యాదుతో ప్రభుత్వం స్పందించిందని రుజువుగా ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని నిదర్శనంగా ఉత్తర్వులు తనకు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆయన కోరారు.


## విద్యార్థులకు త్రీడి ప్రింటింగ్ టెక్నాలజీ పై అవగాహన



మంథని ప్రతినిధి, : మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్రీమ్, స్టార్ట్, రైజ్ సంస్థ ప్రతినిధులు త్రీడి ప్రింటింగ్ టెక్నాలజీ పై అవగాహన కల్పించారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇండస్ట్రియల్ సెక్టార్ వంటి అంశాల పైన అవగాహన కల్పించడం జరుగుతుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. త్రీడీ ప్రింటింగ్ ఎలా పనిచేస్తుందో విద్యార్థుల మాటల్లో వారు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జ్యోతి, డ్రీమ్, స్టార్ట్, రైజ్ సంస్థ ప్రతినిధులు , విద్యార్థులు పాల్గొన్నారు

## రాష్ట్రాల్లో సృష్టి రహస్యాలు

హైదరాబాద్,తెలంగాణ దిశ : సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసు తీవ్రత జాతీయ స్థాయికి చేరింది. డాక్టర్ నమ్రతకు చెందిన సృష్టి హాస్పిటల్ పెద్ద ఎత్తున నగదు లావాదేవిలు జరపడంతో మనీల్యాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. దాంతో తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన సృష్టి హాస్పిటల్ కేసులోఈడీ రంగ ప్రవేశం చేసింది. తమకు కేసు వివరాలను తెలియజేయాలని ఈడీ అధికారులు హైదరాబాద్ పోలీసులకు లేఖ రాశారు.డాక్టర్ నమ్రత సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ పేరుతో 8 రాష్ట్రాల్లో కార్యకలాపాలు సాగించినట్లు పోలీసులు గుర్తించారు. దాదాపు 80 మంది పిల్లలను విక్రయించి రూ.25 కోట్ల వరకు వసూలు చేసినట్లు భావిస్తున్నారు. ఆ డబ్బును డాక్టర్ నమ్రత విదేశాల్లో పెట్టుబడులు పెట్టినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నమ్రతా బ్యాంక్ ఖాతాలతోపాటు, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ లావాదేవీలను పరిశీలించిన అధికారులు మనీ లాండరింగ్ జరిగిందని గుర్తించారు. సృష్టి ఫర్టిలిటీ సెంటర్ డాక్టర్ నమ్రత ఎనిమిది రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా కోట్ల రూపాయలు సంపాదించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ జరిగిందన్న ఆరోపణలతో ఈడీ రంగంలోకి దిగింది.సంతానం కలగడం లేదని ఆస్పత్రికి వస్తున్న దంపతులను లక్ష్యంగా చేసుకుని ఐవీఎఫ్ విధానంలో పిల్లలు పుడతారని నమ్మించి వారి వద్ద నుంచి లక్షల రూపాయాల్లో వసూలు చేసినట్లు డాక్టర్ నమ్రతపై ఆరోపణలున్నాయి. బిక్షాటన చేసేవారు, మద్యం తాగడానికి డబ్బుల కోసం చూసే వారిని తీసుకెళ్లి వారికి వెయ్యి రూపాయల



చొప్పున ఇచ్చి వారి వద్ద నుంచి స్పెర్మ్ కలెక్ట్ చేసి ఐవీఎఫ్ చేశారని సైతం ఆరోపణలు వచ్చాయి. ఆపై నవజాత శిశువులను కొనుగోలు చేసి వారినే ఐవీఎఫ్ ద్వారా పుట్టిన పిల్లలు అని డాక్టర్ నమ్రత, హాస్పిటల్ సిబ్బంది ఎందరో దంపతుల నుంచి లక్షల రూపాయల చొప్పున వసూళ్లకు పాల్పడ్డారు.ఇటీవల విజయవాడ పోలీసులు ఒక నవజాత శిశువును అమ్ముతున్న గ్యాంగ్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ గ్యాంగ్లో అజిత్సింగ్ నగర్కు చెందిన ముగ్గురు మహిళలు ఉన్నారు. ఈ గ్యాంగ్ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తూ పిల్లలను అమ్ముతున్నట్లు పోలీసులు తెలిపారు. విజయవాడలో ఇలాంటి మూడు నుంచి నాలుగు గ్యాంగ్లు క్రియాశీలంగా ఉన్నాయని సమాచారం. ఈ గ్యాంగ్లకు సృష్టి హాస్పిటల్తో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ గ్యాంగ్ సభ్యులు సృష్టి హాస్పిటల్ హైదరాబాద్ ఆఫీస్, విజయవాడ బ్రాంచ్ను సైతం సందర్శించినట్లు పోలీసులకు ఆధారాలు లభ్యమయ్యాయి. ఈ కేసులో పోలీసులు ఇదివరకే ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు. డాక్టర్ నమ్రత కేసు విచారణలో పోలీసులకు సహకరించడం లేదు. పైగా త్వరలోనే బయటకు వచ్చాక తనను ఇబ్బంది పెట్టిన వారి సంగతి చూస్తానని చెప్పడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఏపీలో జరిగిన దానికి హైదరాబాద్ లో కేసు నమోదు విచారణ చేపట్టారని ఆమె తరపు లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు.

## ఎన్నికల సంస్కరణలే శరణ్యం !

దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చజరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి.ఇందుకోసంఅవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్ల తో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృథా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయంవృథా అవుతోంది. వీటికి చిత్తశుద్ధి ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకుఅవకాశంఉంది. అలా కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్లైన్లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలు బాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్థతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిఒ జవాబు దారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్న రాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి. 1989లో ఓటు హక్కును 18 ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియిమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.

## హెచ్ ఎం ఎస్ జాగృతి కూటమి సమావేశం

కమాన్ పూర్,తెలంగాణ దిశ : సింగరేణి సంస్థలో హెచ్ఎంఎస్ మరి జాగ్రత్త కూటమికిసమావేశం జరిగింది. సింగరేణి సంస్థ రామగుండం 3ఏరియాలో శాంతి స్వరూప్ స్టీరింగ్ కమిటీ సభ్యులుగ నియమితు లైనందున రాష్ట్ర స్టీరింగ్ కమిటీ లో హెచ్ ఎం ఎస్ నండి 3 మూడు జాగృతి నుండి 3 మొత్తం 6 సబ్యుల స్టీరింగ్ కమిటీ - సారయ్య- శ్రీ రాంపూర్, రాజాబాబు- బెల్లంపల్లి, శాంతి స్వరూప్- రామగుండం ప్రాంతం నుండి నియమితులైనారు- కొమ్ము మదనయ్య, ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ, రాజశేఖర, శ్రీనివాస్ పెయ్యల,గోషిక శ్రీకాంత్ ఆర్ జి -3 ఏరియా బ్రాంచ్ కమిటీ నాయకులు -శాంతి స్వరూప్ కు సన్మానం చేసినారు.



## ఘనంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ వేడుకలు...

### ఏఐఎస్ఎఫ్,మాజీ జిల్లా సహాయ కార్యదర్శి మాదరపు రత్నాకర్...




**జమ్మికుంట,తెలంగాణ దిశ :** జమ్మికుంట పట్టణ కేంద్రంలో అఖిలభారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్) మండల సమితి అవ్వర్యంలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు మందారపూ రత్నాకర్, హజరై శ్వేత-అరుణ ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏఐఎస్ఎఫ్ భారత దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం అని భారత దేశంలో ఘనమైన పోరాట చరిత్ర ఉందని, స్వాతంత్ర్యం రాకపూర్వమే దేవంలోనే మొట్ట మొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్ రాజ్ గుర్, సుఖ్దేవ్, నివాడ్‌ల ఇంకా ఎందరో వీరుల సివయ నాధన కోసం బనానా వాసు ప్రేమ్ నారాయణ భారస్ల నాయకత్వన 1936 న ఏఐఎస్ఎఫ్, ఆవిర్భవించిందని ఆయన అన్నారు. ఏఐఎస్ఎఫ్ పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన సంఘం శాస్త్రీయ విద్యావిధానం ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యలపరిష్కారమే ధ్యేయంగాచదువు-పోరాడు నినాదం తో, తెలంగాణ సాయుధ పోరాటంలో, తెలంగాణమలిదశఉద్యమం లో, హాస్టల్ సమస్యలపై విద్యా వ్యతిరేక విధానాలు. అవలంభిస్తున్న పాలకులపై సమరశీల పోరాటాలు, ఉద్యములు చేసిన ఎకైక విద్యార్థి సంఘం అని ఆయన అభివర్ణించారు.అదేవిధంగా 90వ ఆవిర్భావ దినోత్సవేడుకలలో పాల్గొనడం చాలా అనందగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి లద్దునురి విష్ణు, నాయకులు రాకేష్, సురేందర్ రఘు, రామల్, రాజ్, సరీష్, పాల్గొన్నారు.

# ట్రంప్ టారిఫ్... అల్లాడుతున్న అమెరికన్స్




న్యూఢిల్లీ,: అమెరికా ఫస్ట్ నినాదంతో అధికారంలోకి వచ్చిన ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రపంచ దేశాలపై విధిస్తున్న టారిఫ్‌లు ఇప్పుడు ఆ దేశానికే నష్టం చేస్తున్నాయి. ట్రంప్ విధించిన టారిఫ్‌లు ప్రపంచ వాణిజ్య వ్యవస్థలో కలకలం రేపుతున్నాయి. ఈ ఏకపక్ష వాణిజ్య విధానాలు విదేశీ దిగుమతులను లక్ష్యంగా చేసుకున్నప్పటికీ, అమెరికన్ వినియోగదారులపైనే ఎక్కువ భారం పడుతోంది. దుస్తుల నుంచి రోజువారీ అవసర వస్తువుల వరకు ధరలు ఆకాశాన్ని అంటడంతో, అమెరికన్లు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు ఈ ధరల పెరుగుదలను స్పష్టంగా చూపిస్తున్నాయి.ట్రంప్ టారిఫ్‌లు, ముఖ్యంగా చైనా, భారత్, కెనడా, మెక్సికో వంటి దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై విధించిన అధిక సుంకాలు, అమెరికాలో వస్తువుల ధరలను గణనీయంగా పెంచాయి. గతంలో 6 డాలర్లకు లభించిన దుస్తులు ఇప్పుడు 10 డాలర్లకు చేరాయి, అంటే దాదాపు 66% ధరల పెరుగుదల. ఇతర రోజువారీ వస్తువుల ధరలు కూడా 1 డాలర్ నుంచి 10 డాలర్ల వరకు పెరిగాయి. ఈ ధరల పెంపు సామాన్య అమెరికన్ కుటుంబాల బడ్జెట్‌పై తీవ్ర ఒత్తిడి తెస్తోంది. ఈ సుంకాల వల్ల అమెరికన్ కుటుంబాల వార్షిక ఖర్చు సగటున రూ. 2 లక్షల వరకు పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల ద్రవ్యోల్బణం పెరిగి, జీవన వ్యయం గణనీయంగా పెరుగుతుంది. అమెరికన్లు సూపర్‌మార్కెట్లలో, దుకాణాల్లో ధరల షాక్‌ను రికార్డ్ చేస్తూ, తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.ట్రంప్ టారిఫ్‌ల ఉద్దేశం అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించడం, వాణిజ్య లోటును తగ్గించడం అని పేర్కొన్నారు. అయితే, ఈ విధానం ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదని విశ్లేషకులు అంటున్నారు. చైనా నుంచి 34%, భారత్ నుంచి 26%, యూరోపియన్ యూనియన్ నుంచి 20% వంటి అధిక సుంకాలు విధించడంతో, దిగుమతి వస్తువుల ధరలు పెరిగాయి. ఈ ధరల పెంపు అమెరికన్ వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతోంది. ఈ టారిఫ్‌లకు ప్రతీకారంగా ఇతర దేశాలు కూడా అమెరికా వస్తువులపై సుంకాలు విధిస్తున్నాయి. కెనడా 155 బిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన అమెరికా దిగుమతులపై 25% సుంకం విధించింది. చైనా కూడా అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలు విధిస్తూ, ప్రపంచ వాణిజ్య సంస్థలో ట్రంప్ నిర్ణయాన్ని సవాలు చేస్తోంది. ఈ వాణిజ్య యుద్ధం అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఊహించని నష్టాన్ని కలిగిస్తోంది.ఇదిలా ఉంటే.. ట్రంప్ టారిఫ్‌లు కేవలం అమెరికన్లకు మాత్రమే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ సుంకాల వల్ల అంతర్జాతీయ వాణిజ్యం క్షీణించి సప్లై చైన్ తీవ్రంగా దెబ్బతిన్నాయి. యూరోపియన్ యూనియన్, చైనా, జపాన్ వంటి దేశాలు ఈ టారిఫ్‌లను 'అన్యాయమైన' చర్యగా ఖండిస్తూ, ప్రతీకార చర్యలకు దిగాయి. ఇది అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లలో అలజడిని కలిగించింది. భారత్‌లో సెన్సెక్స్ 76,617 పాయింట్ల నుంచి 75,811 పాయింట్లకు పడిపోయింది, ఇతర ఆసియా మార్కెట్లు కూడా నష్టాలను చవిచూశాయి. టారిఫ్‌ల వల్ల డాలర్ బాండ్ల మార్కెట్‌లో సంక్షోభం ఏర్పడింది. జపాన్ వంటి దేశాలు వందల బిలియన్ డాలర్ల విలువైన బాండ్లను విక్రయించడం ప్రారంభించాయి, ఇది అమెరికా ఆర్థిక విశ్వసనీయతపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ పరిణామాలు డాలర్ విలువను బలహీనపరిచే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ట్రంప్ భారత్‌పై 26% నుంచి 50% వరకు సుంకాలు విధించారు, దీనికి భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులు కొనసాగించడమే కారణమని పేర్కొన్నారు. ఈ సుంకాలు భారత ఎగుమతులను దెబ్బతీసినప్పటికీ, కొన్ని రంగాలైతే లాభపడే అవకాశం ఉంది. చైనాపై అధిక సుంకాల వల్ల భారతీయ టెక్స్‌టైల్, ఫార్మా, ఆటోమొబైల్ విడిభాగాల రంగాలు అమెరికా మార్కెట్‌లో పోటీతత్వాన్ని పెంచుకోవచ్చు. విజయమా, విఫలమా?ట్రంప్ టారిఫ్‌లు అమెరికా ఆర్థిక వ్యవస్థను రక్షించడంలో విజయవంతం కాకపోవచ్చని నిపుణులు అంటున్నారు. ఈ సుంకాలు స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించే బదులు, వినియోగదారులపై ఆర్థిక భారం మోపుతున్నాయి. అమెరికన్ ఆర్థిక వేత్తలు ఈ టారిఫ్‌లను 'రెండు వైపులా పదునైన కత్తి'గా అభివర్ణిస్తున్నారు. అంతేకాదు, ఈ విధానాలు అమెరికా యొక్క అంతర్జాతీయ విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయి, ఇది దీర్ఘకాలంలో ఆర్థిక నష్టాలకు దారితీస్తుంది.

## చాన్స్ వస్తే చింతమనేని ప్రభాకర్ వదలరుగా



**ఏలూరు,తెలంగాణ దిశ :** చట్ట సభల్లో అతనో సీనియర్ సభ్యుడు. నియోజకవర్గానికి నాయకుడు. ప్రజలెన్నుకున్న పాలకుడు. ప్రభుత్వ వ్యవస్థల పనితీరుకు పర్యవేక్షకుడు. కానీ ప్రజా సమస్యల్లో మాత్రం అతనే తొలి సేవకుడు. ఆయనే దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.ప్రజలకు సమస్య ఉంటే వాటి పరిష్కారం కోసం తానే తొలి సేవకుడిగా మారతాననే విషయాన్ని మరోసారి నిరూపించుకున్నారు. ఉదయం జోరు వాన కురుస్తున్న సమయంలో దెందులూరు మండలం సోమవరపాడు వద్ద అటుగా ప్రయాణిస్తున్న చింతమనేని ప్రభాకర్ రోడ్ల మీద ఉన్న గుంతల్లో నీరు నిలిచిపోయి ఉండటాన్ని గమనించారు. ఆ గుంతల కారణంమగా మోటారు బైక్ లు కార్లు లారీలు అస్తవ్యస్తంగా నిలిచిపోయి అక్కడ ట్రాఫిక్ ఆగిపోయి ప్రజలు ఇబ్బంది పడడం గమనించారు. వెంటనే తన కాన్వాయ్ నుంచి దిగిన చింతమనేని ప్రభాకర్ ఎవరూ రావాలని ఎదురు చూడకుండా తానే ఒక ట్రాఫిక్ పోలీస్ గా మారి రోడ్డుకు మధ్యలో నిలబడి ట్రాఫిక్ కానిస్టేబుల్ డ్యూటీ ప్రారంభించారు. ముందుగా భారీ వాహనాలను పక్కకు తప్పించి, ద్విచక్ర వాహనాలను ఒక వైపుగా పోనివ్వడం అదేవిధంగా ఎదురుగా వచ్చే వాహనాలను క్రమబద్ధీకరిస్తూ దాదాపు 20 నిమిషాల పాటు అక్కడ సమయాన్ని కేటాయించి ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ లాగా బాధ్యతలు నిర్వహించారు. పూర్తిగా ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. అదేవిధంగా ఇంతలా ప్రజలు ఇబ్బంది పడడానికి కారణమైన గుంతలను సైతం తన కార్యాలయ సిబ్బంది ద్వారా ఫోటోలు తీయించి వాటిని ప్రాజెక్టు డైరెక్టర్, నేషనల్ హైవే అథారిటీస్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే వాటిపై ప్రజలు ఫిర్యాదు చేసే వరకు ఎదురు చూస్తూ కూర్చోకూడదని స్థానిక కూటమి నాయకులు గానీ నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులు సిబ్బంది గానీ వాటిని గుర్తిస్తే సత్వరమే వాటిని పరిష్కరించే విధంగా నాయకులు అధికారులు సిబ్బంది కూడా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. అంతేతప్ప ప్రజలు ఫిర్యాదు చేసినప్పుడు చూద్దామనేటువంటి నిర్లక్ష్య ధోరణిని కూడా ఎవరు పాటించకూడదని, ప్రజలకు అవస్థలు పాలు చేస్తున్న గుంతల సమస్యను పరిష్కరించేలా నేషనల్ హైవే అధికారులు కూడా వెంటనే తగిన చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేశామని చింతమనేని ప్రభాకర్ తెలిపారు.సాధారణంగా చింతమనేని ప్రభాకర్ ఎక్కువగా వివాదాస్పద అంశాల్లోనే వార్తల్లో ఉంటారు. ఈ సారి మాత్రం ప్రజా సేవ కోసం ట్రాఫిక్ కానిస్టేబుల్ గా మారి.. హైలెట్ అయ్యారు. గతంలోనూ చింతమనేని ప్రభాకర్ .. ఎమ్మెల్యేగా కాకుండా సామాన్యుడిగా వ్యవహరిస్తూ ప్రజా సేవలో పాల్గొన్నారని కానీ ఆయన వివాదాల పైనే ఎక్కువగా ప్రచారం జరుగుతుందని అనుచరులు అంటున్నారు. తమ నేత కాస్త దూకుడు తగ్గించుకుంటే.. ఆయన మంచి పనులే ఎక్కువగా ప్రచారంలోకి వస్తాయని నిట్టూరుస్తున్నారు.

## తిరుపతి హోటల్స్‌లో కల్తీ ఆహారం!

**తిరుపతి,తెలంగాణ దిశ :** టెంపుల్ సిటీ తిరుపతి పవిత్రత దెబ్బతింటోంది. ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు తమ మొక్కులు సమర్పించుకునేందుకు.. తిరుమల వెళ్తుంటే.. వారికి తిరుపతిలోనే విషాహారాన్ని తినిపించేస్తు న్నారు కొందరు. తిరుమల వెళ్లాలంటే.. ముందు తిరుపతిలో దిగా ల్సిందే. అక్కడి కాస్త సేదదీరి.. భోజనం చేసి.. తిరుమల బయల్దేరు తారు. కొందరైతే ఇక్కడే విడిదిని ఏర్పాటు చేసుకుని తిరుమల వెళ్లివస్తుంటారు. అయితే తిరుపతిలోని హోటల్స్, రెస్టారెంట్స్, టిఫిన్ సెంటర్ల పరిస్థితి ఎప్పుడైనా గమనించారా? వాటిలో దుర్గంధం మేటలు వేసింది. కల్తీ పొరలు కట్టింది. దీంతో ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు సంయుక్త దాడులు జరిపారు. ఈ తనిఖీల్లో షాకింగ్ విషయాలు బయటకు వచ్చాయి.వెంకన్న సన్నిధి అంటే ఎంత పవిత్రం గా ఉండాలి. తిరుపతి-తిరుమలను ఎవరూ వేర్వేరుగా చూడరు. తిరుపతి చేరుకున్నామంటేనే ఆధ్యాత్మికత బయటకు వస్తుంటుంది. నిత్యం వేలాదిమంది భక్తులతో కిటకిటలాడే ప్రాంతం తిరుపతి. శ్రీవారి దర్శనం చేసుకునేందుకు వచ్చే భక్తులతో రద్దీగా ఉండే టెంపుల్ సిటీలో కల్తీ ఆహారం ఇప్పుడు పెద్ద సమస్యగా మారిపోయింది. భక్తుల కు రమ్యంగా స్వాగతం పలుకుతున్నా.. ఈ హోటల్స్ , రెస్టారెంట్స్ మాత్రం కంటిలో నలుసులా.. కాలికి ముల్లులా తయారయ్యాయి. రెండురోజులుగా ఫుడ్‌సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు 20 టీమ్స్‌గా ఏర్పడి తనిఖీలు చేస్తున్నారు. తొలి రోజు 30కి పైగా హోటల్స్, రెస్టారెంట్స్‌లో ఆహార భద్రత, తూనికలు కొలతల శాఖ అధికారులు సోదాలు చేశారు. చాలా హోటల్స్‌లో కల్తీ ఆహారాన్ని గుర్తించారు. అంతేకాదు.. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను గుర్తించి సీజ్ చేశారు. రీనెస్ట్ హోటల్‌లో జరిపిన తనిఖీల్లో కుళ్ళిపోయి బూజు పట్టిన మాంసం బయటపడింది. వెంటనే అధికారులు మాంసాన్ని సీజ్‌చేసి ల్యాబ్‌కు పంపారు. హోటల్‌కు నోటీసులు జారీచేశారు. చాలా హోటల్స్‌లో ముందురోజు తయారుచేసిన బిర్యానీ, కోడిగుడ్లు, ఇతర ఆహార పదార్థాలను గుర్తించారు. అంతేకాదు.. కొన్ని పాన్‌షాపుల్లో 3-4 రోజుల క్రితం తయారుచేసిన కిళ్లీలను గుర్తించి.. సీజ్ చేశారు.ఇక రెండో రోజు బేకరీలు, స్వీట్ స్టాల్స్, తయారీ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. జాయింట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు, లీగల్ మెట్రాలజీ జాయింట్ కంట్రోలర్ సుధాకర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. తిరుపతితో పాటు పరిసర ప్రాంతాల్లో రెండో రోజు కూడా 20 టీమ్స్ గా ఏర్పడి సంయుక్త దాడులు చేపట్టారు. రేణిగుంటలోని ఈః ఫుడ్స్, ఇండస్ట్రియల్ ఏరియాలోని క్యూటీ ఫ్రూటీ పరిశ్రమల్లో దాడులు నిర్వహించారు. తయారీ విధానాన్ని, వాడుతున్న ముడిసరుకులు, రసాయనాలు, రంగులపై ఆరా తీసిన అధికారులు ఎలాంటి లైసెన్సులు లేకుండా ఉత్పత్తులు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అసలు లైసెన్సులకే అప్లై చేయకుండా ఆహారపదార్థాల తయారీ చేస్తున్నట్లు గుర్తించారు. తయారీపై యజమానులను నిలదీశారు. క్రిమినల్ కేసులు నమోదు చేసి, తయారీ కేంద్రాన్ని సీజ్ చేస్తున్నట్లు అధికారులు చెప్పారు.ఇక రేణిగుంటలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న ఫ్రూట్ కేవ్స్ పరిశ్రమలో ఎలాంటి ప్రమాణాలు పాటించడంలేదని గుర్తించారు. శాంపిల్స్ సేకరించి నోటీసులు జారీ చేశారు. పరిమితికి మించి రంగులు, ప్రమాదకర రసాయనాలు వాడుతున్నారని గుర్తించారు. మరోవైపు ప్యాకింగ్ లోనూ ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్నట్లు తేల్చారు.

## నాలుగేళ్ల ముందే ఎన్నికల వ్యూహాలు

**విజయవాడ,తెలంగాణ దిశ:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారా? అంటే అవుననే అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల సంఖ్య పెరగనున్నాయి. ప్రస్తుతమున్న 175 నియోజకవర్గాల నుంచి 225 నియోజకవర్గాలకు అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరగనుంది. అయితే ఈసారి ఎన్నికల్లో బలమైన నేతలను బరిలోకి దించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. గత ఎన్నికల్లో మాదిరిగా తన ఫొటోను నమ్ముకుని ఎన్నికలకు వెళితే బొక్కా బోర్లాపడతామని ఆయన భావిస్తున్నారు. కేవలం అభ్యర్థుల ఎంపికతోనే విజయం సాధ్యమవుతుందని ఆయనకు సీనియర్ నేతలకు సూచనలు ఇచ్చినట్లు తెలిసింది. దీంతో ఆయన తన నిర్ణయాన్ని పునస్సమీక్షించుకోవడానికి రెడీ అయిపోయినట్లు వార్తలు వస్తున్నాయి.... ఎన్నికలు దగ్గర పడే సమయంలో ఇతర పార్టీల నుంచి నేతల రాక మొదలవుతుంది. సహజంగానే అధికార పార్టీపై ఉన్న అసంతృప్తి నేతలతో పాటు టిక్కెట్ దక్కదని భావించిన వారు కూడా వైసీపీ వైపు చూసే అవకాశాలు లేకపోలేదు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ లేదా జనసేన, లేకుంటే వైసీపీ తప్ప మరొక ప్రత్యామ్నాయం లేదు. కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పటికీ అందులో చేరి ఎవరూ చేతులు కాల్చుకోవడానికి సిద్ధంగా ఉండరు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో దాదాపు మాయమయిపోయింది. నేతలు కొద్దో గొప్పో ఉన్నా పార్టీ సిద్ధాంతాలను నమ్మి ఉన్న వారు కొందరయితే, కేంద్రంలో అధికారంలోకి వస్తే తమకు పదవులు వస్తాయని భావించే వారు మాత్రమే కొనసాగుతున్నారు... అందుకే టీడీపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీల నుంచి వచ్చే నేతలను వైసీపీ లో చేర్చుకోవడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. తన జిల్లాల పర్యటనలో స్థానికనాయకత్వానికి కూడా ఈ మేరకు సంకేతాలు అందచేస్తున్నారు. ఇటీవల జరిగిన పలు సమావేశాల్లోనూ నేతలకు కొత్త నేతలు, పార్టీకిఉపయోగపడే వారు, వారి చేరికతో బలం పెరుగుతుందని భావిస్తే ఖచ్చితంగా చేర్చుకునే అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారు. అటువంటి నేతల జాబితాను తయారు చేయాలని కూడా ఇటీవల జరిగిన రాష్ట్ర యువజన విభాగం నేతలతో సమావేశమయిన జగన్ ఇదే రకమైన వ్యాఖ్యలు చేశారు. సామాజికవర్గ పరంగా బలమైన నేతలు వస్తే , చేర్చుకోవడానికి సిద్ధమని ప్రకటించారు. అయితే ఇప్పటి వరకూ పార్టీని వీడి వెళ్లిన నేతల విషయంలో మాత్రం జగన్ మనసు మారలేదని తెలిసింది. పార్టీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లారు. అనేక నియోజకవర్గాల్లో నేతలు తాను గతంలో ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ వారు కష్టకాలంలో వదిలేసివెళ్లిపోయారు. విషయంలో పునరాలోచించాలని సీనియర్ నేతలు కోరగా, అందుకు జగన్ పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలిసింది. పార్టీని వీడి వెళ్లినవారు ఎంత పెద్దవారైనా, బలవంతులైనా, తన బంధువులైనా సరే తిరిగి తన వద్దకు తీసుకు రావద్దని కూడా నేతలకు సూచించినట్లు తెలిసింది. అలా చేస్తే కార్యకర్తలకు తప్పుడు సంకేతాలు ఇచ్చినట్లవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## కేబినెట్ లోకి సోమిరెడ్డి...ప్రయత్నాలు

**నెల్లూరు,తెలంగాణ దిశ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చంద్రబాబు కేబినెట్ లోకి చేరడానికి తహతహలాడుతు న్నారు. అందుకే వైసీపీకి కౌంటర్ లు ఇవ్వడంలో ముందుంటారు. ఏ విషయంలోనైనా సోమిరెడ్డి ముందుంటున్నారు. వైసీపీ అధినేత జగన్ పై విమర్శలు చేయడం లో ప్రస్తుతం ఉన్న మంత్రుల కన్నా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంటనే స్పందిస్తూ ఆయన టీడీపీ నాయకత్వం దృష్టిలో పడాలని ప్రయత్నిస్తున్నట్లు కనపడుతుంది. లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రిగా చేయాలని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేయాలని కూడా సోమిరెడ్డి డిమాండ్ చేయడం వెనక మంత్రివర్గంలోకి ఛాన్స్ వస్తుందేమోనన్న ఆశ ఆయనలో స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు. తన ప్రత్యర్థి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కూడా సుదీర్ఘకాలం జైలులో ఉంచి తన సత్తా చూపారు.వరసగా ఓడిపోయినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి చంద్రబాబు కేబినెట్ లో మంత్రి పదవి ఖాయం. ఎందుకంటే సింహపురిలో ఆయనే పార్టీలోకింగ్. మరొకరు పోటీ లేరు. కానీ ఈసారి చాలా రోజుల తర్వాత సర్వేపల్లి నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. బలమైన వాయిస్.. సామాజికవర్గం అంతకు



మించి పార్టీలో తొలి నుంచి ఉన్న వ్యక్తిగా ఆయనను ఎవరూ కాదనలేరు. అలాంటిది ఈసారి మాత్రం ఆయనకు అనేక రూపాల్లో మంత్రి పదవులకు ఇబ్బందులు కలిగాయి. నెల్లూరు జిల్లా నుంచి నారాయణ ఎన్నిక కావడంతో ఆయనకు ఖచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాల్సి వచ్చింది. అదేసమయంలో పార్టీలో చేరిన ఆనం రామనారాయణరెడ్డికి కూడా మంత్రి పదవి దక్కడంతో సోమిరెడ్డిని పక్కన పెట్టారు. వైసీపీ లోకి వచ్చే నేతల లిస్ట్ బయటకు రెండున్నరేళ్ల తర్వాత... కానీ రెండున్నరేళ్ల తర్వాత అయినా చంద్రబాబు మంత్రి వర్గ విస్తరణ తప్పదని అంటున్నారు. ఎందుకంటే ఇప్పుడున్నమంత్రుల పట్ల చంద్రబాబు అసంతృప్తిగానే ఉన్నారు. అయితే వెనువెంటనే మంత్రివర్గం నుంచి తప్పిస్తే ప్రభుత్వంపై తప్పుడు సంకేతాలువెళతాయని భావించి చంద్రబాబు రెండేళ్ల తర్వాత ఖచ్చితంగా మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు చేస్తారని అంటున్నారు. ఎన్నికల టీంను సిద్ధం చేసుకుంటారని అంటున్నారు. తొలిదఫా యువతకు ప్రాధాన్యత ఇచ్చినా రెండో విడతలో మాత్రం సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. అందుకే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన వంతు ప్రయత్నంలో భాగంగా అందరికంటే వేగంగా స్పందిస్తున్నారంటున్నారు. మొత్తం మీద సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రయత్నం ఏ మేరకు ఫలిస్తుందన్నది చూడాల్సి ఉంది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### హైదరాబాద్ విద్యార్థిని శ్రీజావర్మ దుర్మరణం

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన విద్యార్థిని మృతి చెందింది. ఎంఎస్ కోసం అమెరికా వెళ్లిన శ్రీజావర్మ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. శ్రీజావర్మ ఈ మధ్యే ఎంఎస్ పూర్తి చేసింది. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి అపార్ట్‌మెంట్ నుంచి బయటకు వచ్చి భోజనం చేసేందుకు కారులో రెస్టరంట్‌కు వెళ్లింది. భోజనం చేసి తిరిగి వస్తుండగా ఆమె వాహనాన్ని ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీజా వర్మ తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో శ్రీజా వర్మతో పాటు ఆమె స్నేహితురాలు కూడా ఉన్నట్లు- సమాచారం. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా రామారుకల గ్రామానికి చెందిన శ్రీనివాస్ వర్మ, హేమలత దంపతులకు శ్రీజా వర్మ, శ్రేయా వర్మ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాస్ వర్మ దంపతులు బతుకుదెరువు కోసం కొన్నేళ్ల క్రితం నగరానికి వలస వచ్చారు. మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని శ్రీకృష్ణానగర్‌లో నివాసముంటున్నారు. శ్రీనివాస్ వర్మ డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. ఆయన భార్య ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారు. వీరి పెద్ద కుమార్తె శ్రీజా వర్మ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. శ్రీనివాస్ వర్మ చిన్న కుమార్తె శ్రేయా వర్మ సైతం ఎంఎస్ చేసేందుకు 20 రోజుల క్రితం అమెరికా వెళ్లింది. ఈ వార్త తెలియడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.

# మంథని జపాన్ సిట్టోరియం షికోకై కరాటే విద్యార్థుల ప్రతిభ




### -వెండి కాంస్య పథకాలు సాధించిన విద్యార్థులు

**మంథని,తెలంగాణ దిశ:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో మంథని జపాన్ సిట్టోరియం షికోకై కరాటే విద్యార్థుల అత్యంత ప్రతిభ కనబరిచి వెండి కాంస్య పథకాలు సాధించారు. ఈనెల న్యూఢిల్లీ లో తాల్కటోర ఇండోర్ స్టేడియంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన 19వ ఆల్ ఇండియా ఇండిపెండెన్స్ కప్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణ ద్వారా పెద్దపెల్లి జిల్లా మంథని కి చెందిన జపాన్ షెటోరియో షికొకై కరాటే విద్యార్థిని విద్యార్థులు అండర్ 17, అండర్ 14 కథ మరియు కుమితే విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచారు..అండర్ 17 కుమితే విభాగంలో ఎండి తహసిన్ తైభ వెండి పతకం, కథ విభాగంలో కాంస్య పథకం.. అండర్ 14 కుమికే విభాగంలో పోగుల శివ సాకేత్ కాంస్య పథకం.. బండారి మణికంఠ కథ విభాగంలో కాంస్య పథకం.. మారేడు కొండ రిషి కథ విభాగంలో కాంస్య పథకం సాధించారు. ఈ సందర్భంగా శిక్షకులు కావేటి సమ్మయ్య మాట్లాడుతూ గత 25 సంవత్సరముల నుండి మంథనిలో ఉచిత కరాటే శిక్షణ ఇస్తూ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో మంథని కి మలేషియాలో బంగారు వెండి పథకం హర్యానాలో బంగారు పతకం మధ్యప్రదేశ్లో బంగారు పతకం గోవాలో బంగారు పథకం ఇలా ఎన్నో అంతర్జాతీయ జాతీయ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మా విద్యార్థులు ఎన్నో పథకాలు సాధించి పెట్టడానికి ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థుల కు శిక్షణ ఇచ్చానన్నారు. ఈ పథకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను షిటోరియు షికొకై ఇండియా అధ్యక్షులు మరియు కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఢిల్లీ భరత్ శర్మ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ శిఖోకాయి రిప్రెజెంటేటివ్ పాలకుర్తి పాపయ్య, తెలంగాణ కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, మల్యాల రామస్వామి, ఇన్స్ట్రక్టర్స్ నాగలి రాకేష్, జడగల శివాని, శివ గణేష్, మెట్టు హాసిని, కే శ్వేత నందన, టి హర్షిని, పి హర్షవర్ధన్లు అభినందిం చారు. ఉచిత కరాటే శిక్షణ పొందడానికి ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు 9848503412 నెంబర్లో సంప్రదించాలన్నారు.

# గ్రామాలలో పారిశుద్ధ్య కారక్రమాలను నిరంతరం నిర్వహించాలి

### -మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్





**మంథని,తెలంగాణ దిశ:** గ్రామాలలో పారిశుద్ధ్య కారక్రమాలను నిరంతరం నిర్వహించాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంథని మండలం నాగారం గ్రామ పంచాయతీలో డీఎల్పిఓ సతీష్ కుమార్ తనిఖి నిర్వహించారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి, గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదని హెచ్చరించారు. వర్షాకాల దృష్ట్యా సీషనల్వ్యాదుల ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం సక్రమంగా చేయాలని గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో నిరంతరం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ జరిపి శేగ్రిగేషన్ షెడ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసినాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలని పంచా యతీ కార్యదర్శికి, మల్టిపర్పస్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేసినారు. నర్సరీనిసందర్శించి మొక్కలను ప్రతిపాదిత ప్రదేశముల లో నాటించవలసినదిగా ఆదేశించారు. గ్రామ పంచా యతీలో అన్ని వార్డులలో ఫాగింగ్ కచ్చితంగా చేయించాలన్నారు.
సీజనల్ వ్యాదుల పట్ల జజాగ్రత్తగా వ్యవహరించి ప్రజలకు స్వియ శుభ్రత పై అవగాహణ కల్పించలన్నారు. గ్రామంలో డేంగ్యూ ఒక్కరికి వ్యాపించిన గాని పంచాయయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకుంటామన్నా రు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భోగే వికాస్, గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ రాయ్ పూర్ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే




**విజయనగరం,తెలంగాణ దిశ :** ఫ కేంద్రం ఏపీకి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. కీలక ప్రాజెక్టులను మంజూరు చేస్తోంది. ముఖ్యంగా రైల్వే తో పాటు జాతీయ రహదారులకు సంబంధించిన ప్రాజెక్టులను ఏపీకి కేటాయిస్తోంది కేంద్రం. భవిష్యత్తులో అమెరికా తరహాలో ఏపీ రోడ్లు ఉంటాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల్లో విశాఖ రాయ్ పూర్ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం పనులు వేగవంతం అయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ 2022 నవంబరులో ఈ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మొత్తం 464 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రహదారిని 2024 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే వివిధ కారణాలతో ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు. దీంతో ఈ ఏడాది డిసెంబర్ వరకు గడువు పొడిగించారు. అయితే తాజా పరిస్థితుల దృష్ట్యా వచ్చే ఏడాదికి ఈ పనులు పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలని జాతీయ రహదారుల సంస్థ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మూడేళ్ల కిందట ఈ హైవే నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. ప్యాకేజీ 4 కింద విజయనగరం జిల్లా కంటకాపల్లి, విశాఖ జిల్లా సబ్బవరం మధ్య 19.562 కిలోమీటర్ల పొడవునా పనులు జరుగుతున్నాయి. అయితే ఓ రెండు కిలోమీటర్లు మినహా రోడ్డు పనులు తుది దశకు వచ్చాయి. రూ. 638 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ ప్యాకేజీ పనులు జరుగుతున్నాయి. మరోవైపు ఉత్తరావల్లి కంటకాపల్లి మధ్య రెండు కిలోమీటర్ల హైవే పనులు ఇప్పటివరకు మొదలు పెట్టలేదు. అయితే ఇక్కడ పరిహారం సమస్య ఉంది. నిర్వాసితులు కోర్టుకు వెళ్లారు. కోర్టు పరిధిలో ఉండడం వల్లే ఇక్కడ రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. ఇంకోవైపు విశాఖ అరకు నేషనల్ హైవే పక్కన గాంధీనగర్ దగ్గర లింక్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. అలాగే కొత్తవలస కిరుండాల్ రైల్వే లైన్ పై ఫ్లై ఓవర్ నిర్మాణం కూడా జరుగుతోంది. ఇదే మార్గంలో గులివిందాడ, కొండ దాబాలు ప్రాంతంలో నేషనల్ హైవే పనులు నిలిచిపోయాయి. అక్కడ టోల్ ప్లాజా నిర్మాణం వల్ల పనులకు ఆటంకం కలిగింది. సమీపంలో బ్రిడ్జి నిర్మాణం కూడా ఆగిపోయింది. అయితే విద్యుత్ లైన్ల మార్పు, భూ సేకరణ సమస్యల వల్ల ఆగినట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించి పనులు మొదలు పెడతామని అధికారులు చెబుతున్నారు. గులివిందాడ దగ్గర్లో 400 కె.వి విద్యుత్ లైన్ మార్చాల్సి ఉండగా.. దీనికి అనుమతులు రావడంతో త్వరలో పనులు మొదలు పెడతామంటున్నారు అధికారులు. బ్రిడ్జి కోసం హైవేకు ఇరువైపులా స్తంభాలు వేశారు. అయితే అక్కడ 400 కే.వి విద్యుత్ లైన్ ను మార్చాల్సి ఉంది. విశాఖ నుంచి రాయపూర్ వరకు నిర్మిస్తున్న ఈ రహదారి.. మధ్యలో విజయనగరం, పార్వతీపురం మన్యం మీదుగా వెళుతుంది. మధ్యలో ఒడిస్సా కూడా ఉంటుంది. ఈ హైవే అందుబాటులోకి వస్తే ఒడిస్సా తో పాటు చత్తీస్గడ్ వెళ్లేందుకు ప్రయాణించే సమయం తగ్గుతుంది. 12 గంటల్లో కాకుండా ఆరు గంటల్లోనే వెళ్లొచ్చు. విశాఖ నుంచి పారిశ్రామిక ఉత్పత్తులు, వనరులు తరలించేందుకు ఎంతగానో దోహదపడనుంది.

# సమాజ భవిష్యత్తు యువశక్తిపైనే ఉంది

### ఈదునూరి శంకర్
### జాతీయ యువజన అవార్డు గ్రహీత



ప్రజా క్రాంతి, రామగుండం :అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈరోజు స్థానిక గోదావరిఖని శాఖ గ్రంధాలయంలో యువ మిత్ర సేవా సమితి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత ఈదునూరి శంకర్ పాల్గొని మాట్లాడుతూ మన దేశం, మన సమాజం, మన భవిష్యత్తు ం ఇవన్నీ యువత శక్తిపైనే ఆధారపడి ఉన్నాయి. యువత కలలు కనాలి, ఆ కలలను కార్యరూపంలోకి తేవాలి, సమాజానికి మార్గదర్శకులు కావాలి. ఈ ప్రత్యేక దినం మనకు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం, సేవా భావం అనే మూడు విలువలను గుర్తు చేస్తుంది. విద్య, సాంకేతికం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమానత్వం ం ప్రతి రంగంలోనూ యువత ముందుండాలి. మన ఆలోచనలు సానుకూలంగా ఉంటే, మన కృషి నిబద్ధతతో ఉంటే, మన దేశ అభివృద్ధిలో మనం గొప్ప పాత్ర పోషించగలుగుతాం. ప్రతి యువకుడు మరియు యువతి దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావం అనే మార్గంలో నడుస్తూ, ప్రపంచంలో మార్పు తీసుకురావాలి. యువత ఒక్కరి విజయమే కాకుండా, సమాజం మొత్తం అభివృద్ధికి కృషి చేయాలి. మన అందరం కలిసికట్టుగా జ్ఞానం, కృషి, సేవ అనే త్రివేణి సంగమంగా మారి, రాబోయే తరాలకు వెలుగైన భవిష్యత్తు సృష్టిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం యువ మిత్ర సేవా సమితి నాయకులు ఎలకంటి సుధీర్, ఉట్ల సురేష్ ,నాగేష్ లతోపాటు గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

# కొత్త పట్టాదారు రైతులు రైతు బీమా కు దరఖాస్తులు చేసుకోవాలి

### -అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి
### -మంథని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ అంజని



**మంథని,తెలంగాణ దిశ :** కొత్త పట్టాదారు రైతులు తప్పనిసరిగా రైతు బీమా దరఖాస్తులు సమర్పించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాల కులు ఎన్. అంజని తెలిపారు. 2025 జూన్ 5వ తేదీ వరకు పట్టా పాస్ బుక్కు పొందిన రైతులు ఇప్పటివరకు రైతు బీమా చేసుకొని వారు ఈసారి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు మండల ఏవో వివరాల ప్రకారం 1966 ఆగస్టు 14 నుండి 2007 ఆగస్టు 14 మధ్యలో పుట్టినవారు మాత్రమే ఈ పథకానికి అర్హులు అని ఈ వయో పరిమితి లోపల ఉండే అర్హులైన కొత్త పట్టాదారులు తమ ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, బ్యాంకు ఖాతా వివరాలు మరియు అవసరమైన పత్రాలతో నిర్ణిత తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. రైతు బీమా పథకం కింద రైతులకి అనుకొని మరణం లేదా ప్రమాదం జరిగిన సందర్భంలో వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది కాబట్టి అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. చివరి తేదీ తర్వాత దరఖాస్తులు స్వీకరించబడవని స్పష్టం చేశారు. అలాగే ఎటువంటి సందేహాలు ఉన్నరైతులు తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు ప్రతి అర్హులైన రైతు ఈ పథకం లబ్ధిని పొందేలా చూడడం మనందరి బాధ్యత అని ఏడిఏ అంజని పేర్కొన్నారు.

# మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ పై సమావేశం



**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** సింగరేణి సంస్థ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు అన్నీ గనులలో కంపెనీ యొక్క స్థితి గతులను గురించి, ప్రస్తుత సంవత్సర ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పాదకత, పరికరాల వినియోగం, ఖర్చు, ఏరియాలో మరియు కంపెనీలో ఉత్పత్తి స్థితి మొదలైన అంశాలపై ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకొనుటకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సమావేశములో 2025-26 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత మరియు బొగ్గు రవాణా, కంపెనీ లక్ష్యాలు, భూగర్భగనుల యంత్రముల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రముల వినియోగం, సింగరేణి సంస్థ లో అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు మరియు ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి? తదితర అంశాలపైన మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది.

మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల తెలిపిన విషయాలను గమనంలో ఉంచుకొని మన ముందు ఉన్న సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కోవడం కోసం ఉద్యోగులు బాధ్యత నెరిగి భూగర్భ గనుల్లో ఉన్న అన్నీ డిపార్ట్మెంట్స్ లో పనులు చేయుటకు సిద్దంగా ఉండాలని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకటయ్య గారు అన్నారు. సంస్థ పదికాలాల పాటు ఉండాలంటే ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని వారు అన్నారు.
ల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, డిజిఎం (పర్సనల్) %ఁ% అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర ఉన్నారు. ఇంకా ఈ సమావేశంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, వకీల్ పల్లి ఏజెంట్ ఏ.నెహ్రూ, గని మేనేజర్ రవికిరణ్, రక్షణ అధికారి రామ్ కుమార్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, సంక్షేమాధికారి నరేష్ మరియు పిట్ సెక్రెటరీ బొంత రాజు వకీల్ పల్లి గని ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి: ఎపిఎ జి.యం



పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సింగరేణి సంస్థ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని నందు మంగళ వారం నిర్వహించిన అవగాహణ కార్యక్రమాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, పని గంటలు పెంచుతూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి రూపొందించిన ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు.
ఇట్టి అవగాహన కార్యమాన్ని అన్ని బదిలీ(షిఫ్ట్) లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు వివరించారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మేనేజర్ సునీల్ కుమార్, సీనియర్ పి.రాజేశం ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత


**గోదావరిఖని,తెలంగాణ దిశ :** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మత్తు వదులు వ్యసనాలకు లోను కాకు అనే నినాదంతో సోదర బంధం రాఖీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం ఎస్.ఐ ఎం శ జి. సంధ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ బి. స్వర్ణలత మాట్లాడుతూ నేటి యువత తమ వంతు బాధ్యతగా డ్రగ్స్ రహిత సమాజాన్ని కొరకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళ ల హక్కులు, అంగన్వాడీ సేవలు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, సఖి సేవలు, టోల్ ఫ్రీ నెంబర్స్, ఉన్నత విద్యా, లింగ వివక్షత, పోకసో చట్టం, బాల సదనం సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

## 'యూనివర్సల్ లైసెన్స్' పొందిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్!




స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటివరకు ఈ విభాగంలో ఉన్న ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్(ఏయూఎస్ఎఫ్‌బీ) ఇకపై పూర్తిస్థాయిలో వాణిజ్య బ్యాంకుగా మారనుంది. దీనికి సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఏయూఎస్ఎఫ్‌బీకి యూనివర్శల్ లైసెన్స్ మంజూర్ చేసింది. దీంతో గత దశాబ్ద కాలంలోనే తొలిసారి ఈ లైసెన్స్ పొందిన బ్యాంకుగా నిలిచింది. దేశంలో పనిచేస్తున్న 11 చిన్న ఫైనాన్స్ బ్యాంకులలో అతిపెద్దదైన ఏయూ బ్యాంక్ గురువారం 'సూత్రప్రాయంగా' ఆమోదం పొందింది. ఇది బ్యాంకు ప్రయాణంలో ఒక మైలురాయిగా ఉండనుంది. దీనివల్ల దేశంలోని ఇతర చిన్న బ్యాంకులు కూడా పెద్ద బ్యాంకులుగా మారడానికి తలుపులు తెరుస్తుంది. ఇప్పటికే ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు కూడా యూనివర్శల్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. చివరిసారిగా 2014లో ఆర్‌బీఐ బంధన్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ(ఇప్పుడు ఐడీఎఫ్‌సీ ఫస్ట్) బ్యాంకులకు ఈ తరహా బ్యాంకింగ్ లైసెన్స్ మంజూరు చేసింది. దీంతో గత దశాబ్ద కాలంలోనే తొలిసారి ఈ లైసెన్స్ పొందిన బ్యాంకుగా నిలిచింది. దేశంలో పనిచేస్తున్న 11 చిన్న ఫైనాన్స్ బ్యాంకులలో అతిపెద్దదైన ఏయూ బ్యాంక్ గురువారం 'సూత్రప్రాయంగా' ఆమోదం పొందింది. ఇది బ్యాంకు ప్రయాణంలో ఒక మైలురాయిగా ఉండనుంది. దీనివల్ల దేశంలోని ఇతర చిన్న బ్యాంకులు కూడా పెద్ద బ్యాంకులుగా మారడానికి తలుపులు తెరుస్తుంది.కేంద్ర బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం, కనీస నికర విలువ రూ. 1,000 కోట్లతో పాటు ఇతర నిర్దిష్ట ప్రమాణాలు కలిగి ఉన్న లిస్టెడ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు సాధారణ, కమర్షియల్ బ్యాంకుల తరహాలో సేవలందించేందుకు అర్హత సాధిస్తాయి.

## దేశంలో డేటా భద్రతకు అయ్యే సగటు ఖర్చు రూ. 22 కోట్లు



దేశంలో డేటా ఉల్లంఘనలకు సంబంధించి కంపెనీలు చేసే ఖర్చు గణనీయంగా పెరిగిందని ఓ నివేదిక వెల్లడించింది. 2025లో సగటున ఒక్కో సంస్థ చేసే ఖర్చు 13 శాతం పెరిగి రూ. 22 కోట్లకు చేరుకుందని, గతేడాది ఇదే సమయంలో ఈ వ్యయం రూ. 19.5 కోట్లుగా ఉందని గురువారం ప్రకటనలో టెక్ దిగ్గజం ఐబీఎం తెలిపింది. అయితే, ఉల్లంఘనలు జరగకుండా డేటా భద్రత కోసం అయ్యే ఖర్చులు పెరిగినప్పటికీ, కృత్రిమ మేధ(ఏఐ) భద్రత ఇప్పటికీ బలహీనంగానే ఉందని ఐబీఎం నివేదికలో పేర్కొంది. ఫిషింగ్, వ్యక్తిగత సమాచారాన్ని సేకరించేందుకు మోసపూరిత మెసేజ్ లేదా మెయిల్ వంటి ఘటనలే ఎక్కువగా జరుగుతున్నాయని, మొత్తం సైబర్ దాడుల్లో వీటి వాటాయే 18 శాతం ఉందని నివేదిక తెలిపింది. దీని తర్వాత థర్డ్ పార్టీ అమ్మకాలు, సరఫరా హామీ మోసాలు 17 శాతం, వ్యవస్థలపై దాడి 13 శాతంగా ఉన్నాయి. దేశంలో రీసెర్చ్ రంగాలు ఇలాంటి డేటా ఉల్లంఘనలను ఎదుర్కొనేందుకు ఎక్కువ ప్రభావితం అవుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఈ రంగంలోని సంస్థలు దీనికోసం అత్యధికంగా రూ. 28.9 కోట్ల వరకు ఖర్చు చేస్తుండగా, రవాణా పరిశ్రమ రూ. 28.8 కోట్లు, పారిశ్రామ రంగం రూ. 26.4 కోట్లను ఖర్చు చేస్తున్నాయి. మరోవైపు, ఏఐ విస్తృతంగా వాడుకలో ఉన్న నేపథ్యంలో, దాదాపు 60 శాతం సంస్థలు ఇంకా ఏఐ పాలసీని సిద్ధం చేసుకోలేదని, కొన్ని కంపెనీలు అటువంటి పాలసీని అభివృద్ధి చేస్తున్న దశలో ఉన్నాయని నివేదిక తెలిపింది. ఫిషింగ్, వ్యక్తిగత సమాచారాన్ని సేకరించేందుకు మోసపూరిత మెసేజ్ లేదా మెయిల్ వంటి ఘటనలే ఎక్కువగా జరుగుతున్నాయని, మొత్తం సైబర్ దాడుల్లో వీటి వాటాయే 18 శాతం ఉందని నివేదిక తెలిపింది. దీని తర్వాత థర్డ్ పార్టీ అమ్మకాలు, సరఫరా హామీ మోసాలు 17 శాతం, వ్యవస్థలపై దాడి 13 శాతంగా ఉన్నాయి. దేశంలో రీసెర్చ్ రంగాలు ఇలాంటి డేటా ఉల్లంఘనలను ఎదుర్కొనేందుకు ఎక్కువ ప్రభావితం అవుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. చాలా కంపెనీలు మళ్లీ అవకాశం ఉండదనే హడావుడిలో ఏఐని ఉపయోగించడంపై దృష్టి సారించాయి కానీ ఏఐ భద్రత, పాలసీని దాటవేస్తున్నాయని అభిప్రాయపడింది.

## తగ్గనున్న జీఎస్‌టీ భారం..?




మధ్యతరగతి ప్రజలకు శుభవార్త, మధ్యతరగతి, అల్పాదయవర్గాలవారు ఎక్కువగా వినియోగించే వస్తువులు, ఉత్పత్తులపై జీఎస్టీని తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. జీఎస్టీ విధానాన్ని మరింత సరళతరం చేసే లక్ష్యంతో 12శాతం జీఎస్టీస్లాబ్‌లో ఉన్నవస్తువుల్లో కొన్నింటిపై పన్ను పూర్తిగా తొలగించడం, 5శాతానికి తగ్గించాలని కేంద్రం ఆలోచిస్తోంది. మధ్యతరగతి, బలహీన వర్గాల వారు ఎక్కువగా ఉపయోగించే వస్తువులపైనే దృష్టి పెట్టా రు. పన్నుతగ్గనున్న వస్తువులలో టూత్‌పేస్ట్, టూత్‌పౌడర్, గొడుగులు, కుట్టుమిషన్లు, ప్రెషర్ కుక్కర్లు, వంట పాత్రలు, ఎలక్ట్రిక్ ఐరన్‌లు, గీజర్‌లు, తక్కువ సామర్థ్యం గల వాషింగ్ మిషీన్లు, సైకిళ్లు, 1000 రూపాయలకన్నా ఎక్కువ ధర ఉన్న రెడీమేడ్ వస్తువులు, 500 నుంచి 1000 రూపాయలలోపు ధరఉంటే చెప్పులు, స్టేషనరీ వస్తువులు, టీకాలు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణా లు, వంటి చాలా వస్తువులు ఉన్నాయి. ఈ చర్య వల్ల ప్రభుత్వంపై రూ.40 వేలకోట్ల నుంచి 50 వేల కోట్ల భారం పడుతుంది. అయితే ఈ భారాన్ని భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వస్తు వినియోగం పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రతిపాదనకు వచ్చింది. దీనివల్ల తక్కువ ధరలు అమ్మకాలు పెరుగుతాయని, చివరికి పన్ను బేస్, దీర్ఘకాలిక జీఎస్టీ వసూళ్లు పెరుగుతాయని కేంద్రం నమ్ముతోంది.పన్నుతగ్గనున్న వస్తువులలో టూత్‌పేస్ట్, టూత్‌పౌడర్, గొడుగులు, కుట్టుమిషన్లు, ప్రెషర్ కుక్కర్లు, వంట పాత్రలు, ఎలక్ట్రిక్ ఐరన్‌లు, గీజర్‌లు, తక్కువ సామర్థ్యం గల వాషింగ్ మిషీన్లు, సైకిళ్లు, 1000 రూపాయలకన్నా ఎక్కువ ధర ఉన్న రెడీమేడ్ వస్తువులు, 500 నుంచి 1000 రూపాయలలోపు ధరఉంటే చెప్పులు, స్టేషనరీ వస్తువులు, టీకాలు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణా లు, వంటి చాలా వస్తువులు ఉన్నాయి.

# సిబిల్ స్కోర్‌పై ఆర్బీఐ కీలక నిర్ణయం..



బ్యాంకు నుంచి రుణం తీసుకోవాలంటే ప్రతి వ్యక్తికి సిబిల్ స్కోర్ అవసరం. సిబిల్‌ను బట్టే బ్యాంకులు రుణాలు అందిస్తాయి. అయితే ఇది వరకు బ్యాంకులు 15 లేదా నెల రోజులకోసారి సిబిల్ స్కోర్‌ను అప్‌డేట్ చేసేవి. కానీ ఇప్పుడు నియమాలు మారనున్నాయి. గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు లేదా ఆటో రుణాలు తీసుకునే వారికి రిజర్వ్ బ్యాంక్ అనుకూలమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కంపెనీలు 15 రోజులకు ఒకసారి అప్‌డేట్ చేసే సిబిల్ స్కోర్ సమాచారాన్ని ఇప్పుడు రియల్ టైమ్‌లో ఇవ్వాల్సి ఉంటుందని ఆర్‌బిఐ తన ఇటీవలి ఉత్తర్వులో పేర్కొంది. ఆర్‌బిఐ ఈ నిర్ణయం వల్ల రుణం తీసుకునేవారికి పెద్ద ప్రయోజనం లభిస్తుందని భావిస్తున్నారు. ట్రాన్స్‌యూనియన్ సిబిల్ వంటి క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు (సిఐసిలు) పక్షం రోజులకు ఒకసారి (15 రోజులు) కాకుండా నిజ సమయంలో డేటాను అందించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) డిప్యూటీ గవర్నర్ కోరారు. సిఐబిల్ డేటాను వేగంగా పంపడం వల్ల అందరికీ వ్యవస్థపై నమ్మకం, సామర్థ్యం, పారదర్శకత పెరుగుతుందని ఆయన అన్నారు.

జ×దీ×ూ స్కోర్‌లకు సంబంధించిన సమాచారాన్ని ఇప్పుడు రియల్ టైమ్‌లో అందించాలని =దీ× తన తాజా ఉత్తర్వులో పేర్కొనడం గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు లేదా ఆటో రుణాలు తీసుకునే వారికి కొంత ఉపయోగంగా ఉంటుంది.

## పసిడి ప్రియులకు శుభవార్త

## తగ్గిన గోల్డ్ రేట్స్



పసిడి ప్రియులకు శుభవార్త. గత వారం ట్రంప్ సుంకాల కారణంగా బంగారం ధరలు కొండెక్కాయి. రికార్డ్ స్థాయిలో బంగారం ధరలు పెరిగాయి. శ్రావణమాసంలో ధరలు పెరగడంతో కొనుగోలుదారులు హడలెత్తిపోయారు. ఈ వారం కూడా ధరలు మరింత పెరగొచ్చన్న నిపుణుల హెచ్చరికలతో బెంబేలెత్తిపోయారు. కానీ ఈ వారం మాత్రం కాస్తా ధరలు ఉపశమనం కలిగించాయి. తులం బంగారం ధర రూ. 760 తగ్గింది. ఇక వెండి ధరలు కూడా ఉపశమనం కలిగిస్తున్నాయి. 24 క్యారెట్ల గ్రాము బంగారం ధర 760 రూపాయలు తగ్గి.. రూ. 1,02, 280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర 700 రూపాయిలు తగ్గి.. తులం బంగారం ధర రూ. 93,750 దగ్గర ట్రేడ్ అవుతోంది. మరోవైపు 18 క్యారెట్ల గ్రాము బంగారం ధర 570 రూపాయిలు తగ్గి 10 గ్రాముల ధర రూ. 76,710 దగ్గర ట్రేడ్ అవుతోంది. వెండి ధర మాత్రం కాస్త ఉపశమనం కలిగించింది. కేజీ వెండి రూ. 1,17, 000 దగ్గర ట్రేడ్ అవుతుంది. చెన్నైలో మాత్రం కేజీ సిల్వర్ ధర రూ. 1, 27, 00 ఉండగా.. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరులో మాత్రం రూ. 1,17,000 దగ్గర ట్రేడ్ అవుతుంది.

## హైదరాబాద్‌లో జెడ్ఎస్ కార్యాలయం

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్, టెక్నాలజీ సంస్థ జెడ్ఎస్ హైదరాబాద్‌లో కొత్త కార్యాలయం ప్రారంభించింది. హైటెక్ సిటీలోని రహేజా ఐటీ పార్క్‌లో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయంలో 500-600 మంది ఉద్యోగులు పని చేయవచ్చని జెడ్ఎస్ వెల్లడించింది. దేశంలోని హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్ జీసీసీల కోసం తన సర్వీస్ సామర్థ్యాలు విస్తరించే వ్యూహంలో భాగంగానే ఈ కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపింది. హైదరాబాద్‌లో తాము కార్యకలాపాలు ప్రారంభించిన ఏడాది లోగానే ఈ వ్యూహాత్మక విస్తరణ కూడా చేపట్టినట్టు కంపెనీ రీజినల్ మేనేజింగ్ ప్రిన్సిపల్ మోహిత్ సూద్ తెలిపారు. అమెరికాలోని ఇవాన్‌స్టన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న జెడ్ఎస్ ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న 35 కార్యాలయాల్లో 13,000 మంది పని చేస్తున్నారు.

## ఆవు పేడతో లక్షలు.. నిషా జైస్వాల్ సక్సెస్ స్టోరీ..

కోవిడ్ మహమ్మారి ఎందరో జీవితాలను ప్రభావితం చేసింది. అలా కోవిడ్ కారణంగా ప్రభావితం అయిన వారిలో మధ్యప్రదేశ్‌లోని రేవా పట్టణంలోని నాకా ప్రాంతంలో నివసించే నిషా ఒకరు. లాక్‌డౌన్ కారణంగా ప్రజలు ఉద్యోగాలు కోల్పోతున్న సమయంలో నిషా బ్యాంకింగ్ పరీక్షలకు సిద్ధమవుతోంది. ఈక్రమంలో ఆమె ఉద్యోగం కోసం వేచి ఎదురుచూడకుండా, కోవిడ్ సమయంలోనే తనే నలుగురికి ఉపాధిని ఇచ్చేలా ఒక స్టార్టప్‌ను ప్రారంభించింది. ఇంతకి ఆమె స్థాపించిన స్టార్టప్ ఏంటి, అసలు ఆమె సక్సెస్ స్టోరీ ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.. నిషా తండ్రి పంచాయతీ కార్యదర్శి, ఆమె తల్లి గృహిణి. ఆమెకు ఒక అక్క, చార్టర్డ్ అకౌంటెంట్ అయిన సోదరుడు ఉన్నారు. నిషా రేవాలోని సెంట్రల్ అకాడమీ స్కూల్ నుంచి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, భోపాల్‌లోని బర్కతుల్లా విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. తర్వాత ఆమె బ్యాంకింగ్ పరీక్షలకు సిద్ధం కావడం ప్రారంభించింది. కరెక్ట్‌గా అదే సమయానికి కోవిడ్ మహమ్మారి కారణంగా ఆమె తన చదువును మధ్యలో వదిలేసింది. ఇక దేని కోసం ఎదురుచూడకుండా తానే ఒక స్టార్టప్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. చిన్నప్పటి నుంచి తనకు, తన కుటుంబానికి ఆవులంటే చాలా అభిమానం అని నిషా తెలిపింది. ఆమె కుటుంబ సభ్యులు కొందరు చాలా కాలంగా ఆవులను పెంచుతున్నారు. లాక్‌డౌన్ సమయంలో ఇంట్లో ఖాళీగా ఉన్నప్పుడు ఆమెకు తన సొంత వెంచర్‌ను ప్రారంభించాలనే ఆలోచన వచ్చింది. ఆవు పేడతో అగరుబత్తులు తయారు చేయాలనే ఆలోచన చేసినట్లు నిషా పేర్కొంది. తన ఆలోచన రూపం దాల్చడానికి తన అన్నయ్య రూ. 4 లక్షలు ఇచ్చి స్టార్టప్ ప్రారంభించడానికి సహాయం చేశాడంది. వ్యాపారులకు ఉచితంగా అగరుత్తులు ఇవ్వడం అనే నిషా మార్కెట్ ప్లాన్ సక్సెస్ అయ్యింది. చివరికి వినియోగదారుల నుంచి అగరుబత్తులకు మంచి స్పందన లభించింది. ఆమె ఉత్పత్తి న్యాణమైనదని, గుర్తించిన ప్రజలు ఆమె విజయంలో కీ రోల్ ప్లే చేశారు. క్రమక్రమంగా మార్కెట్లో ఆమె అగరుబత్తులకు డిమాండ్ పెరగడంతో, నిషా క్రమంగా తన వ్యాపారాన్ని విస్తరించింది. ఆమె



అగరుబత్తులను పెద్ద మొత్తంలో తయారు చేయడానికి ఒక ఆటోమేటిక్ యంత్రాన్ని కొనుగోలు చేసింది. ఈక్రమంలో ఆమె తన స్టార్టప్‌లో కొంతమంది స్థానికులకు ఉపాధి కల్పించింది. ప్రతి సంవత్సరం ఆమె దాదాపు రూ. 2 లక్షలు సంపాదిస్తున్నట్లు, ఇప్పటి వరకు తన స్టార్టప్ రూ. 5 నుంచి రూ. 6 లక్షల లాభం సంపాదించిందని చెప్పారు. ఆవు పేడతో తయారు చేసిన సువాసన గల ధూపం కర్రలకు నిషా పేటెంట్ పొందింది. ఆమె తన బ్రాండ్‌కు 'సాత్విక్' అని పేరు పెట్టింది. తన తయారు చేసే ప్రాడక్ట్స్ పర్యావరణ అనుకూలంగా ఉంటాయని తెలిపింది. సాత్విక్ బ్రాండ్ వస్తువులు గులాబీ, లావెండర్, గుగ్గల్, పైనాపిల్, గంధపు చెక్క వంటి వివిధ సువాసనలలో లభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది భారతీయ రైల్వేల 'వన్ స్టేషన్, వన్ ప్రొడక్ట్' పథకంలో కూడా ఎంపికైంది. ఈ పథకం కింద ఈ ఉత్పత్తులు రేవా రైల్వే స్టేషన్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. ఇవే కాకుండా ఆమె ఇల్లు, కార్యాలయ అలంకరణ కోసం ఉత్పత్తులను కూడా తయారు చేస్తున్నట్లు తెలిపారు. దీపావళి సందర్భంగా ఇళ్లను అలంకరించడానికి ఆవు పేడతో తయారు చేసిన ఆకర్షణీయమైన దియాలను, పర్యావరణ అనుకూల రాఖీలతో సహా అనేక ఉత్పత్తులను తయారు ఆమె చేస్తున్నారు. నిషా తన ఉత్పత్తులను అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ వాణిజ్య వేదికలలో త్వరలో విక్రయించాలని చూస్తున్నట్లు తెలిపారు. నిషా ప్రస్థానం ఎందరో యువతులకు ప్రేరణగా నిలుస్తుంది.

## ఒక నెలలో రూ.18 వేల కోట్లు వెనక్కి..!

భారత స్టాక్ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడిదారులు నిరంతరం డబ్బును ఉపసంహరించుకుంటున్నారు. ఒక ఆగస్టు నెలలోనే దలాల్ స్ట్రీట్ నుంచి రూ. 18 వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. మొదటి త్రైమాసికంలో కంపెనీల బలహీన ఫలితాలు, అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు, రూపాయి విలువ పతనం కారణంగా విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు ఆగడం లేదని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీని కారణంగా మార్కెట్లో కూడా చాలా ఒత్తిడి కనిపిస్తోందని అన్నారు. గత వారంలో స్టాక్ మార్కెట్ మందకొడిగా కొనసాగింది. వారంలో చివరి ట్రేడింగ్ రోజైన శుక్రవారం.. మార్కెట్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 765.47 పాయింట్లు పడిపోయి 79,857.79 వద్ద ముగిసింది. సూచి పతనానికి ప్రధాన కారణాలలో ఒకటి మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడిదారులు వేగంగా డబ్బును ఉపసంహరించుకోవడమని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు 2025లో ఇప్పటివరకు భారత స్టాక్ మార్కెట్ నుంచి రూ. 1.13 లక్షల కోట్లు ఉపసంహరించుకున్నారు. డిపాజిటరీ డేటా ప్రకారం.. ఆగస్టు 1 - 8 మధ్య, షేర్ల నుంచి రూ. 17,924 కోట్లు ఉపసంహరించు కున్నారు. జూలైలో కూడా రూ. 17,741 కోట్లు ఉపసంహరిం చుకున్నారు. కానీ మార్చి, జూన్ మధ్య కాలంలో భారత స్టాక్ మార్కెట్‌లో రూ. 38,673 కోట్లు పెట్టుబడి పెట్టారు. మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియాకు చెందిన హిమాన్షు శ్రీవాస్తవ మాట్లాడుతూ.. ఇటీవల చోటుచేసుకుంటున్న విదేశీ పెట్టుబడిదా రులు ఉపసంహరణలకు భారత్-అమెరికా వాణిజ్య ఉద్రిక్తతలు పెరగడం, బలహీనమైన త్రైమాసిక ఫలితాలు, రూపాయి విలువ తగ్గడం కారణమని అన్నారు. జూలై చివరలో అమెరికా భారతీయ వస్తువులపై 25% సుంకం విధించింది. దానికి గత వారం అదనంగా 25% సుంకాన్ని జోడించింది. ఇది మార్కెట్లో భయాన్ని, షేర్ల విక్రయానికి కారణం అయ్యిందని అభిప్రాయపడ్డారు.ఏంజెల్ వన్ విశ్లేషకుడు వకార్ జావేద్ ఖాన్ మాట్లాడుతూ.. ఈపరిస్థితి %ఫీ×% సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని, పెట్టుబడిదారులు రిస్క్-విముఖత వ్యూహాన్ని అనుసరించారని అన్నారు. అమెరికా బాండ్ దిగుబడి పెరుగుదల కారణంగా విదేశీ మూలధనం అమెరికా వైపు కదులుతోందని పేర్కొన్నారు. అయితే, ఈ కాలంలో, సాధారణ రుణ పరిమితిలో రూ. 3,432 కోట్లు, రూ. 58 కోట్లు పెట్టుబడి పెట్టాయి. భవిష్యత్తులోసెంటిమెంట్ బలహీనంగా ఉండవచ్చని, వచ్చే వారం మార్కెట్ దిశను వాణిజ్య చర్చలు, సుంకాల వివాదాలు నిర్ణయిస్తాయని ఖాన్ తెలిపారు.



## కనీస నిల్వ నిర్ణయం బ్యాంకుల ఇష్టం

గౌజారియా (గుజరాత్): బ్యాంకులకు పొదుపు ఖాతాల కనీస నగదు నిల్వ పరిమితిని నిర్ణయించే స్వేచ్ఛ ఉందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఇది ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో రెండో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకింగ్ సంస్థ ఐసీఐసీఐ బ్యాంక్ తన పొదుపు ఖాతాల కనీస నిల్వ పరిమితిని 10,000 నుంచి ఏకంగా రూ. 50,000కు పెంచడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గుజరాత్‌లోని గౌజారియా గ్రామ పంచాయతీలో సోమవారం నిర్వహించిన ఓ ఆర్థిక సమ్మిళిత కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మల్హోత్రాను మీడియా వర్గాలు ఇదే విషయంపై ప్రశ్నించాయి.

"పొదుపు ఖాతాల కనీస నిల్వ పరిమితిపై నిర్ణయాన్ని ఆర్‌బీఐ ఆయా బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు కనీస నిల్వను రూ. 10,000గా నిర్ణయించగా.. మరికొన్ని రూ. 2,000కు పరిమితం చేశాయి. ఈ మధ్యనే కొన్ని బ్యాంకులు పరిమితిని పూర్తిగా ఎత్తివేశాయి.ఇది ఆర్‌బీఐ నియంత్రణలో లేని అంశ"మని మల్హోత్రా సమాధానమిచ్చారు.ఆర్థిక శాఖకు లేఖ రాసిన బీబీడీబీఎం: ఐసీఐసీఐ బ్యాంక్ తాజా నిర్ణయాన్ని బ్యాంక్ బచావో దేశ్ బచావో మంచ్ (బీబీడీబీఎం) తప్పుపట్టింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలంటూ కేంద్ర ఆర్థిక శాఖకు ఈ సంస్థ లేఖ కూడా రాసింది. ఈ అన్యాయమైన, తిరోగమన నిర్ణయం బ్యాంకింగ్ సేవల సమ్మిళితం, వృద్ధి లక్ష్యాలకు విఘాతమని లేఖలో పేర్కొంది

# సదా కొత్త అవతారం..


సదా పేరు చెబితే చాలామందికి 'జయం' సినిమాలో ఆమె చెబుతున్న "వెళ్ళవయ్యా వెళ్ళు" అనే డైలాగ్ వెంటనే గుర్తొస్తుంది. ఆ సినిమా ద్వారా టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ, తన టాలెంట్‌తో అతి తక్కువ సమయంలో భారీ క్రేజ్ సంపాదించుకుంది. అంతేకాదు, లెజెండరీ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'అపరిచితుడు'లో అవకాశం దక్కించుకుంది. దీంతో సౌత్ సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ అవుతుందని అందరూ భావించారు. ఆ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ అయినా, ఆమె కెరీర్ ఊహించినంత ముందుకు సాగలేదు. 'అపరిచితుడు' తర్వాత సదా సరైన స్క్రిప్ట్‌లు ఎంచుకోలేకపోయింది. వరుస ఫ్లాపులతో ఆమె క్రేజ్ తగ్గుతూ వచ్చింది. సినిమాలు ఆశించిన స్థాయి చేరకపోవడంతో పాటు, కొన్ని గోల్డెన్ ఆఫర్స్‌ను వదులుకోవడం కూడా ఆమె కెరీర్‌కు ఎదురుదెబ్బ అయ్యింది. చంద్రముఖి సినిమాలో మొదటగా జ్యోతిక పాత్రకు సదాకే అవకాశం వచ్చింది. కానీ 'అపరిచితుడు' షూటింగ్ కారణంగా డేట్స్ కుదరక, ఆ అవకాశాన్ని కోల్పోయింది. శేఖర్ కమ్ముల 'ఆనంద్' చిత్రం కోసం కూడా మొదటగా సదానే అని అనుకున్నారు. కానీ ఆమె ఆ ప్రాజెక్ట్‌ను తిరస్కరించడంతో మరో హీరోయిన్‌కి ఆ అవకాశం దక్కింది. ఇలా సదా అప్పుడు తీసుకున్న తప్పుడు నిర్ణయాలతో తన కెరీర్ సందిగ్ధంలో పడ్డట్టు అయింది. అయితే సిల్వర్ స్క్రీన్ దూరమైనా, సదా బుల్లితెరపై కొన్నాళ్లు తన హవా కొనసాగించింది. 'ఢీ', 'నీతోనే డాన్స్' వంటి డ్యాన్స్ షోలు జడ్జిగా హాజరై మళ్లీ పాపులారిటీ తెచ్చుకుంది. అయితే ఇటీవలి కాలంలో సినిమా, టీవీ రెండినీ కూడా పక్కనపెట్టి సదా పూర్తిగా కొత్త దిశగా అడుగులు వేసింది. సదా ఇప్పుడు కెమెరా ముందుకు కాకుండా కెమెరా వెనకకు వెళ్లింది! ఆమె ప్రస్తుతం వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీపై పూర్తిగా ఫోకస్ పెట్టింది. అనే యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించి, అడవుల్లో జంతువుల వీడియోలు చిత్రీకరించి షేర్ చేస్తోంది.ఇటీవల ఆమె తన నికాన్ కెమెరాతో ఆఫ్రికా అడవుల్లో ఓలోమిన జాతికి చెందిన సింహాన్ని చిత్రీకరించింది. ఆ సింహం స్లోమోషన్‌లో నడుస్తున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటిని చూసినవారంతా సదా ఫోటోగ్రఫీ టాలెంట్‌కి ఫిదా అయ్యారు.



# సినిమా..

## సమంతలా ఉండే నువ్వు.. ప్రియా ఆనంద్‌లా ఐపోయావ్..?

అష్షురెడ్డి సోషల్ మీడియా అణుబాంబు. ఎప్పుడూ పొట్టి పొట్టి బట్టల్లో హాట్ గా కనిపిస్తూ ఉంటుంది. అప్పుడప్పుడు పద్దతిగా కూడా కనిపిస్తుంది. అలాంటి అష్షు చూడడానికి జూనియర్ సమంతలా ఉంటుంది. ఈ విషయాన్నీ నెటిజన్స్,ఫాన్స్ అంటూ ఉంటారు. జూనియర్ సమంత అంటూనే కామెంట్స్ చేస్తూ ఉంటారు. ఐతే ఈ మధ్యకాలంలో ఆమె రూపు రేఖల్లో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. జిమ్ కి వెళ్తూ కొంచెం సన్నబడింది. రీసెంట్ గా తన ఇన్స్టాగ్రామ్ పేజీలో ఒక షార్ట్ డ్రెస్ లో క్యూట్ హాట్ పిక్స్ ని షేర్ చేసింది. ఐతే ఇందులో ఆమె సమంత లుక్స్ అస్సలు కనిపించడం లేదు. ఒక నెటిజన్ ఆమె గురించి ఒక చేశారు. " సమంతలా ఉండేదానివి ప్రియా ఆనంద్ లా అయ్యావ్. కావాలంటే ఒక గంట కూర్చుని నీ లేటెస్ట్ పిక్స్ చూసుకో" అంటూ పోస్ట్ చేశారు. ప్రియా ఆనంద్ లీడర్ మూవీలో రత్నప్రభ అనే రోల్ లో అలాగే రామ రామ కృష్ణ కృష్ణ అనే మూవీలో ప్రియా రోల్ లో నటించింది. అలాగే అష్షు ఫామిలీ స్టార్స్ షోలో సుధీర్ కి మరదలిగా చేస్తోంది. వీళ్ళిద్దరూ జోడి బాగుంది అంటూ ఇంకో నెటిజన్ కామెంట్ చేసారు. హాలీవుడ్ హీరోయిన్ అంటూ మరొకరు కామెంట్ చేసారు. అష్షు బిగ్ బాస్ కంటెస్టెంట్ గా కూడా వెళ్ళింది. ఈ మధ్య టీవీ షోస్ అలాగే ఫోటో షూట్స్ తో ఎంజాయ్ చేస్తోంది. ఇక అష్షు తన పిక్స్ ని పోస్ట్ చేసుకుని "నువ్వేదో బ్లాక్ మ్యాజిక్ చేసావ్" అంటూ కాప్షన్ పెట్టుకుంది.



## ప్రకృతి అందించిన ఆరోగ్య ప్రదాయిని...

# మందార..



మందార చెట్లు సహజంగానే మన అందరి ఇళ్లలోనూ ఉంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దాదాపుగా ప్రతి ఇంట్లోనూ మందార మొక్క ఉంటుంది. ఇవి రంగు రంగుల పూలను పూస్తాయి. అయితే ఎరుపు రంగు రకానికి చెందిన ఒంటి రెక్క మందార పువ్వుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ పువ్వులను ఎండబెట్టి వాటిని నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. అలాగే మందార ఆకులు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మందార చెట్టు ఎల్లప్పుడూ పూలను పూస్తూనే ఉంటుంది. దీనికి పెద్దగా పోషణ కూడా అవసరం లేదు. తరచూ కొన్ని నీళ్లను పోస్తే చాలు, చెట్టు చక్కగా పెరుగుతుంది. ఈ చెట్లు మనకు ప్రతి సీజన్‌లోనూ పచ్చగానే కనిపిస్తుంటాయి. మందార పువ్వులను చూడగానే మనస్సుకు ఎంతోఆహ్లాదం కలుగుతుంది. మనస్సుకు ప్రశాంతత లభిస్తుంది.

**షుగర్, కొలెస్ట్రాల్ సమస్యలకు..:** ఒంటి రెక్క ఎర్ర మందారం పువ్వులలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఆరోగ్యానికి ఈ పువ్వులు ఎంతో మేలు చేస్తాయి. మందారాలనే హైబిస్కస్ అని కూడా ఇంగ్లిష్‌లో పిలుస్తారు. మందార పువ్వులను కొందరు ఇతర పదార్థాలతో కలిపి తింటారు. ఈ పువ్వులను పలు ఔషధాల తయారీలలో, సౌందర్య సాధన ఉత్పత్తులలోనూ వాడుతారు. మనం ఆరోగ్యంగా ఉండేందుకు మందార ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. మందార పువ్వులను యునాని మందుల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ పువ్వులు లేదా ఆకులతో డికాషన్ తయారు చేసి తాగితే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి ఈ పువ్వులు ఎంతో మేలు చేస్తాయి.

రోగ నిరోధక శక్తికి..: మందార పువ్వులలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో రక్తపోటు తగ్గుతుంది. హైబీపీ అదుపులో ఉంటుంది. మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధులు ఉన్నవారు, గొంతు సమస్యలు ఉన్నవారు మందార పువ్వులను ఔషధంగా ఉపయోగించవచ్చు. దీంతో ఆయా వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుంది. మందార పువ్వుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఈ పువ్వుల్లో క్యాల్షియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది ఎముక లను బలంగా మారుస్తుంది. దంతాలు దృఢంగా ఉండేలా చేస్తుంది.

గుండె ఆరోగ్యానికి..: మందార పువ్వుల్లో పీచు అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. జీర్ణక్రియ మెరుగు పడేలా చేస్తుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం ఉన్నవారు ఈ పువ్వులతో తయారు చేసిన టీని తాగితే ఎంతో మేలు జరుగుతుంది. ఆయా సమస్యలు తగ్గిపోతాయి. మందార పువ్వుల్లో ఐరన్ అధికంగా ఉంటుంది.

## నెలసరి సరిగ్గా రాని మహిళలు

# ఈ డైట్‌ను ఫాలో అయితే మంచిది..



పూర్వం స్త్రీలకు హార్మోన్ల సమస్యలు అంతగా ఉండేవి కావు. ఒక్కొక్కరు గంపెడు మంది పిల్లలను సహజసిద్ధంగా ప్రసవించేవారు. కానీ ఇప్పటి తరం వారు తీవ్రమైన హార్మోన్ల సమస్యలతో బాధపడుతున్నారు. నెలసరి సరిగ్గా రావడం లేదు. దీంతో సంతాన లోపం సమస్య మహిళల్లో పెరుగుతోంది. అలాగే చాలా లేటు వయస్సులో పెళ్లిళ్లు జరుగుతున్నాయి. దీనికి తోడు పని ఒత్తిడి, ఆహారం వంటి అనేక కారణాల వల్ల మహిళలలో హార్మోన్ల సమస్య ఏర్పడి నెలసరి సరిగ్గా రావడం లేదు. దీనికి తోడు పీసీవోడీ వంటి సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇవన్నీ సంతానం కలిగేందుకు అవరోధాలుగా నిలుస్తున్నాయి. దీని వల్ల చాలా మంది మహిళలు తమకు సంతానం కలగడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. అయితే మహిళల్లో వచ్చే ఈ హార్మోన్ల సమస్యలకు అనేక కారణాలు ఉంటాయి.

**కారణాలు..:** ప్రస్తుతం చాలా మంది స్త్రీలకు థైరాయిడ్ సమస్య వస్తోంది. యుక్త వయస్సులో ఉన్న అమ్మాయిలు థైరాయిడ్ బారిన పడుతున్నారు. ఇది అలాగే కొనసాగుతుండడం వల్ల వారి సంతాన జీవితంపై ప్రభావం చూపిస్తోంది. దీంతో నెలసరి సరిగ్గా రావడం లేదు. అలాగే చాలా మంది ఆహారం, ఇతర కారణాల వల్ల అధిక బరువుతో బాధఫడుతున్నారు. ఇది కూడా హార్మోన్ల సమస్యకు కారణమవుతోంది. పీసీవోఎస్ ఉన్న మహిళల సంఖ్య కూడా పెరుగుతోంది. చాలా మంది మహిళలు పీసీవోఎస్ కారణంగా సంతానాన్ని పొందలేకపోతున్నారు. అయితే ఈ సమస్యలు ఉన్న మహిళలు కచ్చితంగా డాక్టర్‌ను సంప్రదించాలి. వారు తగు పరీక్షలు నిర్వహించి వ్యాధులను నిర్ధారించి అందుకు అనుగుణంగా మందులను రాస్తారు.

**ఆహారం ముఖ్యం..:** వైద్యులు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ మహిళలు జాగ్రత్తలు పాటించాలి. కొవ్వు అధికంగా ఉండే ఆహారాలను, తియ్యని లేదా నూనె పదార్థాలను తినకూడదు. ఇవి బరువు పెరిగేలా చేస్తాయి. దీంతో మందులను వాడి కూడా ప్రయోజనం ఉండదు. హార్మోన్ల సమస్యలు తగ్గవు. కనుక ఆహారం విషయంలో కచ్చితంగా నియమాలను పాటించాలి. అలాగే నెలసరి సరిగ్గా వచ్చేందుకు గాను అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా తాజా ఆకుకూరలను వారంలో కనీసం 3 సార్లు తినాలి. రోజూ ఏవైనా రెండు మూడు రకాల పండ్లను తింటుండాలి. తృణ ధాన్యాలు, చిరు ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. చియా సీడ్స్, అవిసె గింజలు, గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలతోపాటు బాదం, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా వంటి గింజలను ఆహారంలో భాగం చేసుకోవాలి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215